# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి : సంపుటి : 01, సంచిక : 163, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 20 - ఆగష్టు - 2024


# కూటమి ఫస్ట్ బడ్జెట్ అపుడే...

## తొలిసారి ప్రవేశపెట్టే బడ్జెట్ లో అమరావతి రాజధాని హైలెట్





2లో

జూలై నెలలో మరో నాలుగు నెలల కోసం ఓటాన్ అకౌంట్ కి గవర్నర్ అనుమతి తీసుకుని ఆర్డినెన్స్ ని తెచ్చింది. అయితే ఈ ఏడాది ఇంకా బిగిసి ఆరేడు నెలలు ఉంది. బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని అంటున్నారు. అది నెగిటివ్ గా కూడా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది అని అంటున్నారు.

అమరావతి : ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక పూర్తిస్థాయి బడ్జెట్ ని ప్రవేశపెట్టలేదు అన్నది తెలిసిందే. జూలై నెలలో మరో నాలుగు నెలల కోసం ఓటాన్ అకౌంట్ కి గవర్నర్ అనుమతి తీసుకుని ఆర్డినెన్స్ ని తెచ్చింది. అయితే ఈ ఏడాది ఇంకా బిగిసి ఆరేడు నెలలు ఉంది. బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని అంటున్నారు. అది నెగిటివ్ గా కూడా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది అని అంటున్నారు. ముఖ్యంగా ఏపీలో ఇన్వెస్ట్మెంట్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తోంది. కూటమి ప్రభుత్వం బడ్జెట్ నే ప్రవేశపెట్ట లేకపోయింది అంటే దాని కంటే బాడ్ ఇమేజ్ వేరొకటి ఉండదని అంటున్నారు. అందుకే బడ్జెట్ ని మరో ఆరు నెలలకు పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టాలని కూటమి ప్రభుత్వం డిసైడ్ అయింది అని అంటున్నారు. వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఈ నెలాఖరులోగా పంపాలని కూడా అందుకే కోరారని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే బడ్జెట్ కోసమే చంద్రబాబు తాజాగా ఢిల్లీ వెళ్లారని అంటున్నారు. కేంద్రం చేసే సాయం కనుక కచ్చితంగా అవగాహన లోకి వస్తే బడ్జెట్ లో మిగతా..2లో

## మెరుపులు ఎన్నో !

బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది

ముఖ్యంగా ఏపీలో ఇన్వెస్ట్మెంట్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తోంది

ఈ ఏడాదిలోగా సూపర్ సిక్స్ హామీలు ఎన్ని నెరవేర్చగలం అన్నది కూడా స్టడీ

ఈ బడ్జెట్ లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట

## అన్నా క్యాంటీన్లకు భారీ విరాళం




- రాష్ట్రవ్యాప్తంగా వాటిని అందుబాటులోకి తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం
- అయిదు రూపాయల భోజనం కోసం స్థానికులు బారులు తీరి నిల్చుంటున్నారు
- అయిదు రూపాయలకు ఉదయం టిఫిన్, 10 రూపాయలకు మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనం

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ఇటీవలే మిగతా..2లో

## కోల్?కతాలో ట్రైనీ డాక్టర్ రేప్ కేసు.. ప్రధానికి పద్మ అవార్డు గ్రహీత వైద్యుల లేఖ




- వైద్యుల రక్షణకు మరింత కఠిన చట్టాలు తేవాలని అభ్యర్థన
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు
- దురాగతాలను అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు అవసరం

న్యూఢిల్లీ, వెలుగు: కోల్?కతాలో రెసిడెంట్ డాక్టర్ పై జరిగిన రేప్, అత్యాచార ఘటనపై జోక్యం చేసుకోవాలని 71 మంది పద్మ అవార్డు గ్రహీత వైద్యులు ప్రధాని మోదీకి లేఖ రాశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## మంకీపాక్స్ కలవరం.. రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

తాజాగా మరో వైరస్ మానవాళిని భయపెడుతోంది

ఈ వైరస్‌పై ఇప్పటికే అలర్ట్ అయిన డబ్ల్యూహెచ్‌వో ఎమర్జెన్సీని

15,600 మంకీపాక్స్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు




వివరాలు 2లో..

ఢిల్లీ: కరోనా వైరస్ ప్రపంచ దేశాలను ఎంతలా అతలా కుతలం చేసిందో అందరికీ తెలిసిందే. మిగతా..2లో

## అంతరిక్షంలో అంతుచిక్కని బ్రహ్మపదార్థం : వేగం గంటకు 16 లక్షల కిలోమీటర్లు.. భూమి వైపు

అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన ఏ చిన్న వార్తయినా ఆసక్తి రేపుతుంది



వివరాలు 2లో..

ఢిల్లీ : అంతరిక్షం..అద్భు తాల మ యం. పరిశోధించే కొద్దీ- కొత్త సంగతులు వెలుగులోకి వస్తూనే ఉం టాయి. అంతరిక్ష పరి శోధనలకు సంబంధించిన ఏ చిన్న వార్తయినా ఆసక్తి రేపుతుంది.

## నా ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు




తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి అన్న ఏపీ సీఎం

మహిళల అభ్యున్నతకి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చామన్న చంద్రబాబు

సోషల్ మీడియా వేదికగా రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

## రేవంత్ సర్కార్ కి రేటింగ్ అదిరింది !

- కాంగ్రెస్ ని తెలంగాణా ఏర్పడిన పదేళ్ళ తరువాత ప్రజలు గెలిపించారు
- హామీలను తుచ తప్పకుండా అమలు చేస్తూ ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ కి జనం నిండు మద్దతు
- ప్రభుత్వం ప్రజలు పెట్టుకున్న అంచనాలను దాటి ముందుకు వెళ్ళింది
- కాంగ్రెస్ క్యాడర్ అంతా కలసి ఉత్తమమైన పాలన అందించింది



2లో



హైదరాబాద్ :తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చి జనం కలం నిజం చేసిన కాంగ్రెస్ ని తెలంగాణా ఏర్ప డిన పదేళ్ళ తరువాత ప్రజలు గెలి పించారు. అలా చూస్తే కనుక ఎన్నో ఆశలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన ఎనిమిది నెలలలో ప్రజా విశ్వాసం చూర గొందా లేదా అన్న చర్చ అయితే ఉంది. కానీ తాజాగా వచ్చిన ఒక సర్వేను చూస్తే కనుక మిగతా..2లో

## హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే బాలినేని పిటిషన్.. విచారణ వాయిదా



అసెంబ్లీ పరిధిలో 12 పోలింగ్ కేంద్రాల్లో ఓట్ల రీ వెరిఫికేషన్ కొనసాగుతోంది

బాలినేని విజ్ఞప్తితో ఈవీఎంలను ఎన్నికల సంఘం అధికారులు రీ చెక్

సోమవారం భాగ్యనగర్‌లోని ఈవీఎం కేంద్రం వద్ద రీవెరిఫికేషన్ కొనసాగుతోంది

అమరావతి : ప్రకాశం జిల్లా ఒంగోలు అసెంబ్లీ పరిధిలో 12 పోలింగ్ కేంద్రాల్లో ఓట్ల రీ వెరిఫికేషన్ కొనసాగుతోంది. మిగతా..2లో

## తెలంగాణను వీడనంటున్న వరుణుడు.. పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు...




ఈ భారీ వర్షాలకు నగరంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి

మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు పడే సూచనలున్నట్లు అధికారులు

పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది

పొలం పనులకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు

హైదరాబాద్ : తెలంగాణలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో మిగతా..2లో

## రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అభిషేక్ మను సింఘ్వి



2లో

- కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వి నామినేషన్ దాఖలు
- అభిషేక్ సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నాను
- మన రాష్ట్రానికి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ : తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వి నామినేషన్ దాఖలు చేశారు. మిగతా..2లో

## ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటా: జగన్



అక్కచెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన జగన్

ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్ష

కుటుంబాలకు మంచి భవిష్యత్తును అందించడంలో అక్కచెల్లెమ్మలదే కీలక పాత్ర అని వ్యాఖ్య

అమరావతి : దేశ వ్యాప్తంగా సోదర సోదరీ మణులంతా రాఖీ పండుగ జరుపు కుంటు న్నారు.

## రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్ట్ చేస్తారా?

- రుణమాఫీ కాలేదని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్న హరీశ్ రావు
- నిరసనలు, ఆందోళనలు చేయవద్దనడం హక్కులను కాలరాయడమేనని మండిపాటు
- రైతన్నలపై పెట్టిన కేసులను ఉప సంహరించు కోవాలని డిమాండ్




వివరాలు 2లో..

హైదరాబాద్ : ప్రజాపాలన అని ప్రచారం చేసు కుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజా స్వామిక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట

# అన్నా క్యాంటీన్లకు భారీ విరాళం

మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ఇటీవలే అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా వాటిని అందుబాటులోకి తీసుకొచ్చింది. కృష్ణా జిల్లా గుడివాడలో ఇటీవలే చంద్రబాబు, ఆయన భార్య నారా భువనేశ్వరి తొలి క్యాంటీన్‌ను ప్రారంభించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటయిన తొలి క్యాంటీన్ ఇదే. దీనికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. అయిదు రూపాయల భోజనం కోసం స్థానికులు బారులు తీరి నిల్చుంటున్నారు. తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలంటూ చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. తమ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామంటూ ఎన్నికల సమయంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీలను సైతం ఇచ్చిన విషయం తెలిసిందే. వాటి పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలపై చంద్రబాబు తొలి సంతకం చేశారు కూడా. అన్నా క్యాంటీన్ల కాన్సెప్ట్‌ను తమిళనాడు తొలిసారిగా అమలు చేసింది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అయిదు రూపాయలకు ఉదయం టిఫిన్, 10 రూపాయలకు మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో అమ్మ క్యాంటీన్లు పేరుతో వాటిని ఏర్పాటు చేసింది అప్పట్లో. దీన్ని 2018లో చంద్రబాబు ప్రభుత్వం ఏపీలో అమలు చేసింది. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల అవి మూతపడ్డాయి. దీన్ని పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా అన్నా క్యాంటీన్లు రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయి. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్నాయి. మొన్నటికి మొన్న చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కోటి రూపాయల మొత్తాన్ని విరాళంగా అందజేశారు. ఈ మొత్తంతో కూడిన చెక్కును మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, అక్షయపాత్ర నిర్వాహకులకు అందజేశారు. తాజాగా లోక్‌సభ మాజీ సభ్యుడు గోకరాజు గంగరాజు అన్నా క్యాంటీన్ల నిర్వహణ కోసం కోటి రూపాయల విరాళాన్ని అందించారు. ఈ మొత్తంతో కూడిన చెక్కును ఆయన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలను తెలియజేశారు నారా లోకేష్.

## కోల్ కతాలో ట్రైనీ డాక్టర్ రేప్ కేసు.. ప్రధానికి పద్మ అవార్డు గ్రహీత వైద్యుల లేఖ

మొదటి పేజి తరువాయి

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పద్మ అవార్డు గ్రహీత వైద్యులు ప్రధాని మోదీకి లేఖ రాశారు. కోల్ కతా ఘటనతో వేదనకు గురై ఈ లేఖ రాస్తున్నట్టు తెలిపారు. ఇటువంటి దురాగతాలను అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు అవసరమని చెప్పారు. ఇప్పటికే ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయడం, లైంగిక హింసకు పాల్పడేవారికి కఠిన శిక్షలు పడేలా చేయాలని పేర్కొన్నారు. ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ కార్మికుల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించి త్వరగా దించి త్అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. వైద్యులు, వైద్య నిపుణులు, వైద్య సంస్థలపై దాడులను నివారించడానికి ఉద్దేశించిన హింస నిరోధక బిల్లు-2019 సిద్ధంగా ఉన్నప్పటికి పార్లమెంటు ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. అలాగే ఆరోగ్య సంరక్షణ కార్మికులపై మానసిక, శారీరక హింసకు పాల్పడే వారికి కఠినమైన శిక్ష విధించేలా ప్రతిపాదిత ఆర్డినెన్స్/బిల్లు తేవాలని కోరారు. ఇలాంటి కేసులను న్యాయస్థానాలు వేగంగా పరిష్కరించాలని, ఈ నేరాలను నాన్‌బెయిలబుల్ కేసులుగా పరిగణించాలని రిక్వెస్ట్ చేశారు.

## నా ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు

ఢిల్లీ : దేశవ్యాప్తంగా రక్షా బంధన్ సందడి నెలకొంది. రక్తం పంచుకుపుట్టిన సోదరులు, సోదర భావాన్ని పంచుకుంటున్నవారికి రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెమ్మలు సిద్ధమయ్యారు. ఇక సోషల్ మీడియా వేదికగా రక్షా బంధన్ శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

చంద్రబాబు శుభాకాంక్షలు ఇవే..

"ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి. మహిళలకు ఆస్తిలో సమా కల్న హపించడమేక్కులు కాకుండా ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను మహిళల పేరు పైనే ఇచ్చే సంస్కరణ తెచ్చింది కూడా తెలుగుదేశమే. మహిళా సాధికారత కోసం 'డ్వాక్రా' సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో మహిళా సంక్షేమం కోసం కృషిచేశాం. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటిస్తూ... ఈ 'రక్షాబంధన్' సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా, అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలంగాణను వీడనంటున్న వరుణుడు.. పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు...

మొదటి పేజి తరువాయి


పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు పడుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షాలకు నగరంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. నేటి తెల్లవారు జాము నుంచే నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. భాగ్యనగరంలో మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు పడే సూచనలున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఉత్తర కర్ణాటకను ఆనుకొని ఉన్న తెలంగాణ ప్రాంతంలో ఆవర్తనం విస్తరించి ఉండడంతో, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఇక, నగరంలోరి పలు జిల్లాలకు రెయిన్ అలర్ట్ కూడా జారీ చేసింది. నేడు పట్టణంలోని మహబూబాబాద్, అదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నట్లు వాతావరణ శాఖ భావిస్తోంది. ఈ మేరకు ఐఎండీ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేసింది. వీటితోపాటు సంగారెడ్డి, కామారెడ్డి, రంగారెడ్డి, సిద్ధిపేట, మెదక్, వికారాబాద్, యాదాద్రి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వర్షాలతోపాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నాయని ఐఎండీ పేర్కొంది.

ప్రజలకు సూచనలు..

ఇక, నేడు రేపు, ఎల్లుండి తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ భావిస్తోంది. వర్షం, ఈదురుగాలులతోపాటు ఉరుములు, మెరుపులు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నాయి. ఈ వర్షాలు పడే సమయంలో ప్రజలు కాస్తఅప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులకు పలు సూచనలు చేశారు. పొలం పనులకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు.

## మంకీపాక్స్ కలవరం.. రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

మొదటి పేజి తరువాయి




ఎంతోమంది కరోనా బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఆ భయానక పరిస్థితులను తలుచుకుంటేనే ఇప్పటికీ గుండెల్లో గుబులు పుడుతుంది. అయితే.. కరోనా వైరస్ మానవాళిని విడిచిపెట్టలేదు. కొత్త రూపాల్లో వెంటాడుతూనే ఉంది. గతంలో మాదిరిగా ఎఫెక్ట్ లేకపోయినా.. ఎంతోకొంత ప్రభావం చూపుతూనే ఉంది. తాజాగా మరో వైరస్ మానవాళిని భయపెడుతోంది. ఆఫ్రికా దేశాల్లో శరవేగంగా వ్యపించిన మంకీపాక్స్ వైరస్ ఖండాలకు పాకుతోంది. ఈ వైరస్‌పై ఇప్పటికే అలర్ట్ అయిన డబ్ల్యూహెచ్‌వో ఎమర్జెన్సీని ప్రకటించింది. ప్రపంచ దేశాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తాజాగా మంకీపాక్స్ వైరస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ అత్యవసరం సమావేశం అయ్యారు. ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పీకే మిశ్రా నేతృత్వంలోని అధికారుల బృందంతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంకీపాక్స్‌ని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి.. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ అధికారులకు సూచించించారు. అయితే.. వరల్డ్ వైడ్‌గా ఇప్పటిదాకా 15,600 మంకీపాక్స్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు ప్రధానికి చెప్పారు. అలాగే 537 మరణాలు ఉన్నాయన్నారు. ఇక దేశంలో మాత్రం భారత్‌లో ఈ ఏడాది ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ప్రధాని నరేంద్ర మోదీ అధికారులతో అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి కేసులను సత్వరమే గుర్తించేందుకు పర్యవేక్షణ పెంచి, సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ప్రధాని నరేంద్ర మోదీ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 32 ల్యాబ్‌లను సిద్దంగా ఉన్నాయని, వ్యాధిని అడ్డుకోవడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. అలాగే మంకీపాక్స్ వ్యాధి లక్షణాలను గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు.

# కూటమి ఫస్ట్ బడ్జెట్ అపుడే...మెరుపులు ఎన్నో !

మొదటి పేజి తరువాయి



జూలై నెలలో మరో నాలుగు నెలల కోసం ఓటాన్ అకౌంట్ కి గవర్నర్ అనుమతి తీసుకుని ఆర్డినెన్స్ ని తెచ్చింది. అయితే ఈ ఏడాది ఇంకా బిగిసి ఆరేడు నెలలు ఉంది. బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని అంటున్నారు. అది నెగిటివ్ గా కూడా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది అని అంటున్నారు. ముఖ్యంగా ఏపీలో ఇన్వెస్ట్మెంట్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తోంది. కూటమి ప్రభుత్వం బడ్జెట్ నే ప్రవేశపెట్ట లేకపోయింది అంటే దాని కంటే బాడ్ ఇమేజ్ వేరొకటి ఉండదని అంటున్నారు. అందుకే బడ్జెట్ ని మరో ఆరు నెలలకు పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టాలని కూటమి ప్రభుత్వం డిసైడ్ అయింది అని అంటున్నారు. వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఈ నెలాఖరులోగా పంపాలని కూడా అందుకే కోరారని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే బడ్జెట్ కోసమే చంద్రబాబు తాజాగా ఢిల్లీ వెళ్లారని అంటున్నారు. కేంద్రం చేసే సాయం కనుక కచ్చితంగా అవగాహన లోకి వస్తే బడ్జెట్ లో కొత్త మెరుపులు మెరిపించవచ్చు అని ఆలోచిస్తున్నారు.

ఈసారి బడ్జెట్ ని ఎలా తీర్చిదిద్దాలి ఏఏ అంశాలను ప్రాధాన్యతలుగా తీసుకోవాలి అన్న దాని మీద చర్చించేందుకు రాష్ట్ర కేబినెట్ ఈ నెల 28న మీట్ అవుతుందని అంటున్నారు. ఇక ఈ బడ్జెట్ లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట వేస్తారు అని అంటున్నారు. ఈ ఏడాదిలోగా సూపర్ సిక్స్ హామీలు ఎన్ని నెరవేర్చగలం అన్నది కూడా స్టడీ చేస్తున్నారు. ఈ దసరా నాటికి ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పించాలని ఆలోచిస్తున్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలెండర్లను ఏడాదికి మూడు అన్నవి కూడా కేంద్ర సాయంతో అమలు చేయడం కోసం చూస్తున్నారు. అదే విధంగా రైతు భరోసాని ఏకంగా సంక్రాంతికి మార్చి ఇవ్వాలని చూస్తునారు. సంక్రాంతి రైతుల పండుగ కాబట్టి సెంటిమెంట్ కూడా వర్కౌట్ అవుతుందని యోచిస్తున్నారు. అలాగే మరో నాలుగైదు నెలలకు ఆ హామీ అమలు చేయడం ద్వారా భారాన్ని అప్పటికి మోయగలిగే స్థితికి ఏపీ ఖజానా రావచ్చు అని అంచనా వేస్తున్నారు. ఇక టీడీపీ కూటమి ప్రభుత్వం తొలిసారి ప్రవేశపెట్టే బడ్జెట్ లో అమరావతి రాజధాని హైలెట్ గా ఉండబోతోంది అని అంటున్నారు. అమరావతి రాజధానికి ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల రుణాన్ని అందించేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదముద్ర తెలిపిన సంగతి తెలిసిందే. ఆ నిధులతో ఒక స్టేజ్ దాకా అమరావతిని తేవచ్చు. దాంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు కేంద్రం సైతం అంగీకరిస్తున్న నేపథ్యం ఉంది. ఏపీ ప్రభుత్వం తన పలుకుబడితో పెట్టుబడులను ఎటూ ఆహ్వానిస్తోంది. అలాగే చాలా సంస్థలకు భూములను కూడా ఇస్తోంది. దాంతో అమరావతి రానున్న మూడు నాలుగేళ్లలో ఒక రూపునకు షెపునకూ వస్తుందని అంటున్నారు. ఈ విషయాలనే అడ్జెట్ లో చెప్పడం ద్వారా ఏపీ ప్రజలలో కొత్త ఆశలను రేకెత్తిస్తారు అని అంటున్నారు. అలాగే చంద్రబాబు తాజా ఢిల్లీ పర్యటనలో పోలవరం నిధులకు సంబంధించి కూడా ఒక క్లారిటీ వచ్చింది అని అంటున్నారు. తొందరలో కేంద్ర కేబినెట్ సమావేశమై పోలవరం ప్రాజెక్ట్ కి సంబంధించి సవరించిన అంచనా వ్యయనికి ఆమోదముద్ర వేస్తే ఇక నిధుల వరద పారుతుందని అంటున్నారు. ఆ విషయంలో కూడా ఒక అవగాహన వస్తే బడ్జెట్ లో దానిని కూడా పెట్టి పోలవరం ఎపుడు పూర్తి చేస్తామో కూడా కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పనుంది అని అంటున్నారు. మొత్తానికి చూస్తే కూటమి బడ్జెట్ కాస్తా లేట్ అయినా లేటెస్ట్ గా అనేక సంచలనాలతోనే ఉంటుందని అంటున్నారు. సెప్టెంబర్ లో బడ్జెట్ సెషన్ కోసం ఇపుడు కూటమి సర్కార్ గట్టి కసరత్తునే చేస్తోంది అని అంటున్నారు.

# రేవంత్ సర్కార్ కి రేటింగ్ అదిరింది !

మొదటి పేజి తరువాయి

అలా చూస్తే కనుక ఎన్నో ఆశలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన ఎనిమిది నెలలలో ప్రజా విశ్వాసం చూర గొందా లేదా అన్న చర్చ అయితే ఉంది. కానీ తాజాగా వచ్చిన ఒక సర్వేను చూస్తే కనుక కాంగ్రెస్ టాప్ ర్యాంక్ కి సాధించింది. అంతే రేవంత్ రెడ్డి సర్కార్ కి అదిరి పోయే రేటింగ్ ని ఇస్తూ జనాలు జై కొట్టేశారు. ఇచ్చిన హామీలను తుచ తప్పకుండా అమలు చేస్తూ ప్రణాళికబద్ధంగా ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ కి జనం నిండు మద్దతు ప్రకటించారు. ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధితో కాంగ్రెస్ తెలంగాణను పరుగులు పెట్టిస్తోందని కూడా అశీర్వదించారు. ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ పనితీరుకు 72 శాతం మంది తెలంగాణ వాసులు సంతృప్తి వ్యక్తం చేయడం విశేషం. కాంగ్రెస్ పార్టీ పట్ల పూర్తి విశ్వాసంతో ప్రజలు ఉన్నారని కూడా పల్స్ ఆఫ్ పీపుల్ అనే సర్వే ద్వారా వెల్లడైంది. ఈ సర్వేను తెలంగాణా కాంగ్రెస్ పార్టీ నేతలు అంతా ఫుల్ జోష్ తో ఆహ్వానిస్తున్నారు. ఇది తమ ప్రభుత్వ కమిట్మెంట్ కి నిదర్శనం అని వారు అంటున్నారు. కేవలం ఎనిమిది నెలల స్వల్ప వ్యవధిలో తెలంగాణాలో ప్రభుత్వం ప్రజలు పెట్టుకున్న అంచనాలను దాటి ముందుకు వెళ్ళిందని అంటున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చింది అని అంటున్నారు. అలాగే ప్రజా పాలన అన్న మాటను పూర్తి దృఢ నిశ్చయంతో అమలు చేస్తోందని అగ్ని న్యూస్ సర్వీస్ ఇటీవల నిర్వహించిన సర్వేలో స్పష్టం అయింది. దీని మీద తెలంగాణాకు చెందిన కీలక నేతలు స్పందిస్తూ భేషైన పాలన అందిస్తున్నామని అన్నారు. రేవంత్రెడ్డి నాయాకత్వానికి కాంగ్రెస్ జాతీయ నాయ కత్వం దిశా నిర్దేశానికి పడిన మార్కులుగా ఈ సర్వే ఫలితాలను వారు చెబు తున్నారు. తెలంగాణా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంతోంలో కాంగ్రెస్ క్యాడర్ అంతా కలసి ఉత్తమమైన పాలన అందించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ని అందరూ గర్వించే విధంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతుందని కూడా ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు పెద్దల మార్గదర్శకత్వానికి లభించిన మెప్పుగా కూడా పేర్కొన్నారు. తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ, తాజాగా వచ్చిన సర్వే ప్రభుత్వానికి ఎంతో పాజిటివ్ గా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆయన చెప్పారు. అభివృద్ధితో పాటు సంక్షేమం అమలు చేయడమే కాంగ్రెస్ సాధించిన విజయం అని అన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే టీం వర్క్ అని చెప్పారు. అతి తక్కువ వ్యవధిలో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఫలితాలు సాధించింది అని తెలంగాణా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఒక వైపు లోక్ సభ ఎన్నికల వల్ల ఎన్నికల కోడ్ తో కొన్ని నెలలు పోయినా అతి తక్కువ సమయంలోనే తమ ప్రభుత్వానికి మంచి మార్కులు ప్రజలు వేసారు అని అన్నారు. ప్రభుత్వం బాగా పనిచేసిందిఅని ప్రజలు మెచ్చుడం గ్రేట్ అన్నారు. మహిళలు, యువత, రైతులు ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు మేలు చేసేవిగా ఉన్నాయి అన్నారు. రైతులకు ఒక్కొక్కరికీ రెండు లక్షల దాకా రుణ మాఫీచేయదం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని ఆయన అన్నారు. అలాగే 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడం,ప్రతీ నెలా200 యూనిట్ల ఉచిత విద్యుత్ ని ఇవ్వడం ఇలా అనేక పథకాలు తమ ప్రభుత్వం అమలు చేసిని అని గుర్తు చేసుకున్నారు.

ఇక ప్రభుత్వం పనితీరు మీద మెజారిటీ ప్రజలు సంతృప్తిగా ఉండడం నిజంగా ఆనందకరమని శాసనమండలి సభ్యుడు వెంకట్ బల్మూరి అన్నారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డికే ఈ క్రెడిట్ దక్కుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల మేలు కలయికకు ఇది మంచి రిజల్ట్ అని అన్నారు. పల్స్ ఆఫ్ పీపుల్ ఇన్ తెలంగాణా అనే సర్వేలో 72 మంది పూర్తి సంతృప్తిగా ఉన్నారని, కేవలం 21 శాతం మంది మాత్రమే లేరని వెల్లడైంది. మరో 7 శాతం మంది మాత్రం ఏమీ చెప్పలేమని పేర్కొన్నారు.

మరో 7 శాతం మంది చాలా బాగుంది పాలన అని కితాబు ఇచ్చారు. పది శాతం మంది మంచి పాలన అన్నారు. అగ్ని న్యూస్ సర్వీస్ కి చెందిన ఆర్ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చూస్తే ఈ సర్వే ఆగస్టు 1 నుంచి 10 మధ్యలో చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,664 మంది ఇందులో పాల్గొన్నారు. అలాగే ఈ సర్వేలో తెలంగాణాకు చెందిన పట్టణ గ్రామీణ ప్రజలు ఉద్యోగులు, వ్యాపారులు, శ్రామిక వరాలు విద్యార్థుల వంటి అనేక సామాజిక వర్గాలు అన్నీ పాల్గొన్నాయి. గత ఎనిమిది నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు ప్రజల అంచనాలను మించింది అని సర్వే ఫలితాలు చెబుతున్నారు. నిజానికి మంత్రిగా కూడా పనిచేయని రేవంత్ రెడ్డి సీఎం గా రాణించగలరన్న డౌట్లు ఉన్న వారికి ఆయన పాలనతో సరైన జవాబు చెప్పారు అని అంటున్నారు.

## అంతరిక్షంలో అంతుచిక్కని బ్రహ్మపదార్థం : వేగం గంటకు 16 లక్షల కిలోమీటర్లు.. భూమి వైపు

మొదటి పేజి తరువాయి

ఎక్కడో పాలపుంతలకు అవతల సుదూర తీరాల్లో కొత్త గ్రహాలను కనుగొనడం, కృష్ణబిలాలు వెలుగులోకి రావడం, తొక్కచుక్కలు, గ్రప శకలాలు భూమికి చేరువగా ప్రయాణిం చడం వంటి వార్తలు ఎప్పుడూ ఉత్కం ఠతకు గురి చేసేవే.

అద్భుతం దృశ్యం..:- విశ్వాంతరాల్లో జీవజాలాన్ని కనుగొనడానికి శాస్త్రవేత్తలు సాగిస్తోన్న పరిశోధనలు సాగుతున్న కొద్దీ ఆసక్తికర విషయాలు బయటపడుతూనే ఉంటాయి. అగ్రరాజ్యం అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధనా సంస్థ.. నాసా టెలిస్కోప్ కంటికి ఓ అద్భుత దృశ్యం చిక్కింది.

మిలియన్ మైళ్ల వేగం..:- గెలాక్సీకి అవతల చక్కర్లు కొడుతున్న ఓ అంతుచిక్కని ఖగోళ వస్తువును గుర్తించారు నాసా ఆధ్వర్యంలో పని చేసే ఓ ముగ్గురు అమెచ్యూర్ సైంటిస్టులు. దీని వేగం- గంటకు మిలియన్ మైళ్లు. ఒక వస్తువు ఇంత వేగంతో అంతరిక్షంలో తిరుగుతోండటం ఇదే తొలిసారిగా భావిస్తోన్నారు. ఇది- ఓ నక్షత్రానికి సమానమైన లేదా అంతకంటే తక్కువ ద్రవ్యరాశిని కలిగివుండటం దీని ప్రత్యేకత.

సీవైజ్ ఆబ్జెక్ట్.. :- ఈ ఆబ్జెక్ట్‌కు సీవైజ్ జే124909 అని పేరు పెట్టారు. నాసా పర్యవేక్షణలో అంతరిక్ష పరిశోధనలు సాగిస్తోన్న బ్యాక్‌యార్డ్ వరల్డ్స్: ప్లానెట్ 9 ప్రాజెక్ట్‌లో పని చేసే ముగ్గురు అమెచ్యూర్, సిటిజన్ సైంటిస్టులు మార్టిన్ కబాట్నిక్, థామస్ పీ బికెల్, డాన్ సెసెల్డెన్ దీన్ని గుర్తించారు.

వైజ్ టెలిస్కోప్.. :- హవాయ్‌లో నాసా ఏర్పాటు చేసిన విలియం మైరాన్ కెక్ అబ్జర్వేటరీ, వైడ్ ఫీల్డ్ ఇన్‌ఫ్రారెడ్ సర్వే ఎక్స్‌ప్లోరర్ టెలిస్కోప్ ఆర్బిటర్ సహాయంతో దీన్ని గుర్తించారు. పాలపుంతకు అవతల సంభవించే పరిణామాలు, కొత్త నక్షత్రాలు, గెలాక్సీలను పసిగట్టడానికి నాసా ఈ వైజ్ టెలిస్కోప్‌ను 2009 డిసెంబర్ 14వ తేదీన ప్రయోగించింది.

చివరి ప్రాజెక్ట్.. :- 2013లో దీన్ని మరింత అప్‌గ్రేడ్ చేసింది నాసా. నియోవైజ్ (నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ వైడ్- ఫీల్డ్)గా మార్చింది. ఇప్పటికే అనేక గ్రహశకలాలు, తోకచుక్కలను పసిగట్టింది. వాటి సమాచారాన్ని గ్రౌండ్ స్టేషన్‌కు పంపించింది. ఇప్పుడు తాజాగా సీవైజ్ జే124909ను గుర్తించిందీ టెలిస్కోప్. ఆగస్టు 8వ తేదీన ఈ టెలిస్కోప్ సేవలు నిలిచిపోవడానికి ముందు దీన్ని ఐడెంటిఫై చేసింది.

కోర్ హైడ్రోజన్

సీవైజ్ జే124909 ఆబ్జెక్ట్.. గంటకు మిలియన్ మైళ్ల వేగంతో పాలపుంత చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు మార్టిన్ కబాట్నిక్ చెప్పారు. దాని కోర్‌లో హైడ్రోజన్‌ను పుష్కలంగా ఉందని, వాయువులతో నిండివున్న గెలాక్సీ లేదా నక్షత్రాల మధ్య ఎక్కడో తిరుగుతోందని వివరించారు.

4,000కు పైగా.. :- ఇప్పటివరకు బ్యాక్‌యార్డ్ వరల్డ్స్: ప్లానెట్ 9 ద్వారా నాలుగు వేలకు పైగా ఖగోళ వస్తువులను గుర్తించామని, అవన్నీ కూడా పాలపుంత మధ్యే తిరుగుతుంటాయని మార్టిన్ వివరించారు. సీవైజ్ వస్తువు మాత్రం గెలాక్సీ అవతల మిలియన్ మైళ్ల వేగంతో తిరుగుతోండటం ఆశ్చర్యానికి గురి చేస్తోందని పేర్కొన్నారు.

ఎందుకంత వేగం..

:- ఈ వస్తువు ఎందుకు అంత వేగంతో ఎందుకు కదులుతోందనే విషయంపై అధ్యయనం చేస్తోన్నామని మార్టిన్ తెలిపారు. ఒక నక్షత్రం.. బ్లాక్ హోల్ బైనరీని ఎదుర్కొన్నప్పుడు, గ్లోబులర్ క్లస్టర్ నుంచి బయటకు వెళ్లే సమయంలోనే మాత్రమే అంత వేగం సాధ్యపడుతుందని శాన్ డియాగో యూనివర్శిటీ ఖగోళ- భౌతిక విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కైల్ క్రీమెర్ చెప్పారు.

## రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అభిషేక్ మను సింఘ్వి

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి సహా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సింఘ్వీ మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రమైన తెలంగాణ ప్రగతికి తనవంతు తోడ్పడతానని తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి గ్రెస్ అకాంభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని గెలిపించడం వల్ల రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సింఘ్వీ తెలంగాణ నుంచి ఎంపీగా ఎన్నికవడం వల్ల రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలపై రాజ్యసభలో పోరాడతారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అభిషేక్ సింఘ్వీది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం అని.. సింఘ్వీ వల్ల మన రాష్ట్రానికి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అభిషేక్ సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నానని చెప్పారు.

## ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటా: జగన్

మొదటి పేజి తరువాయి

సోదరులకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటుకుంటున్నారు. జీవితాంతం రక్షగా ఉంటామని వారికి అన్నాతమ్ముళ్లు భరోసా ఇస్తున్నారు. మరోవైపు వైసీపీ అధినేత జగన్ రక్షాబంధన్ సందర్భంగా ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'నా అక్కచెల్లెమ్మలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మీరు మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ ప్రయాణంలో ఎల్లప్పుడూ మీకు నేను తోడుగా ఉంటాను. కుటుంబాలకు మంచి భవిష్యత్తును అందించడంలో అక్కచెల్లెమ్మల పాత్ర కీలకమని నేను బలంగా నమ్ముతాను' అని జగన్ ట్వీట్ చేశారు.

## హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే బాలినేని పిటిషన్.. విచారణ వాయిదా

మొదటి పేజి తరువాయి

బాలినేని విజ్ఞప్తితో ఈవీఎంలను ఎన్నికల సంఘం అధికారులు రీ చెక్ చేస్తున్నారు. అయితే రీ చెక్‌పై బాలినేని శ్రీనివాసులు రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. వీవీప్యాట్లలోని ఓట్లతో సరిపోల్చాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎన్నికల సంఘం వివరణ తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు విచారణ వాయిదా వేసింది. కాగా ఒంగోలు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనుమానాలను ఎన్నికల సంఘం నివృత్తి చేస్తోంది. గత ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గంలో 12 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ సరళిపై తనకు అనుమానాల ఉన్నాయంటూ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈవీఎంల రీవెరిఫికేషన్ కోసం ఆయన రూ.5 లక్షల 44వేలు చెల్లించారు. ఈ క్రమంలో సోమవారం భాగ్యనగర్‌లోని ఈవీఎం కేంద్రం వద్ద రీవెరిఫికేషన్ కొనసాగుతోంది. మే 13 నాటి ఎన్నికల్లో వినియోగించిన 6, 26, 42, 59, 75, 76, 123, 184, 192, 199, 245, 256 పోలింగ్ కేంద్రాల్లో నేడు మాక్ పోలింగ్..రీ చెకింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే బాలినేని శ్రీనివాసులు రెడ్డి మళ్లీ కోర్టును ఆశ్రయించారు.

## రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్ట్ చేస్తారా?

మొదటి పేజి తరువాయి

అప్రజా స్వామిక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. పోలీస్ యాక్ట్ పేరు చెప్పి జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని తమ పార్టీ ఖండిస్తోందన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగివేసారి పోతున్నారని విమర్శించారు. ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లోనే చివరకు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఒకవైపు రైతు బంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని వ్యాఖ్యానించారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా? లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా? అంటూ రైతాంగం కన్నీరు పెట్టుకుంటోందన్నారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యారని విమర్శించారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. "ఎద్దు ఏడ్చిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేద"న్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ అరెస్టులను నిరసిస్తూ రైతాంగానికి మద్దతుగా బీఆర్ఎస్ కార్యాచరణను ప్రకటిస్తుందని హెచ్చరించారు.

శుభోదయం



## బొల్లా నరసింహారావుకు (బి ఎన్ సి) జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నల్లబోతుల



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, శ్రీ మహాలక్ష్మి మిల్క్ ప్రోడక్ట్ అధినేత బొల్లా నరసింహారావు 40వ జన్మదిన వేడుకలు స్థానిక శేష మహల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు బొల్లాను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బొల్లా నరసింహారావుకు (బి ఎన్ సి) జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిడుగు, వాయినేని, పాలపర్తి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, శ్రీ మహాలక్ష్మి మిల్క్ ప్రోడక్ట్ అధినేత బొల్లా నరసింహారావు 40వ జన్మదిన వేడుకలు స్థానిక శేష మహల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పాలపర్తి రమణయ్య (గోపాలపురం) బొల్లాను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బొల్లా నరసింహారావును (బి ఎన్ సి) గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు మహిళలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, శ్రీ మహాలక్ష్మి మిల్క్ ప్రోడక్ట్ అధినేత బొల్లా నరసింహారావు 40వ జన్మదిన వేడుకలు స్థానిక శేష మహల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నాయకురాళ్లు ఆవుల రవణమ్మ, జగదాభి రవణమ్మ, మద్దిశెట్టి రమాదేవి, కొండేటి సుభాషిని, నూర్జహాన్ లు బొల్లాను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించిన లాస్య ప్రియ!



టంగుటూరు, (శుభోదయం న్యూస్) : టంగుటూరు ప్రభుత్వ హై స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని చల్లపల్లి లాస్య ప్రియ ఇటీవల జరిగిన సైనిక స్కూల్ ఎంట్రన్స్ లో విజయం సాధించి జమ్ము కాశ్మీర్ లోని " సైనిక్ స్కూల్ నగ్ రాట్ " నందు ప్రవేశం పొందడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సోమవారం హై స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సభలో లాస్య ప్రియకు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పివిఎస్ తులసి ప్రభ మాట్లాడుతూ విద్యార్థులందరూ లాస్య ప్రియను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లాస్య ప్రియ తల్లిదండ్రులైన చల్లపల్లి వెంకట సుబ్బారావు వందన లకు హెచ్ఎం తులసి ప్రభ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి ఎన్ అరుణ ఉపాధ్యాయులు వి రామారావు వైయల్ శ్రీనివాసులు జే వెంకటేశ్వర్లు కే పుష్పలత తదితరులు ఈ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్రవాడ తిరునాళ్లను మరిపిస్తున్న వైద్యశాలలు

## టైఫాయిడ్,వైరల్ జ్వరాలతో కిక్కిరిస్తున్న ఆసుపత్రులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరులో జీవితకాల రోగాలైన బిపి, షుగర్, కొలెస్ట్రాల్, థైరాయిడ్ వంటి వ్యాధులతో రోగులు నానా అవస్థలు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా విష జ్వరాలు, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు మరోవైపు ప్రజలను ముప్ప తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపుతున్నవి. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల తో పాటు మిగిలిన ప్రవేట్ వైద్యశాలలలో కూడా ఇసుక వేస్తే నేలరాలదు అన్నట్లు రోగులతో నిండిపోయి ఉన్నవి. గతంలో నిత్యావసరాల దుకాణాలు ఉదయం 6 గంటల నుంచి ఓపెన్ చేసి ఉండేవారు. కాలక్రమేనా రోజురోజుకు విస్తరిస్తున్న వ్యాధులతో ఆసుపత్రులు ఉదయం 6 నుంచే ఓపెన్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. నిత్యవసరాల దుకాణాలు మాత్రం ఉదయం 9 నుంచి 10 గంటలకు ఓపెన్ అవుతున్నవి. ప్రతి ఇంటిలో ఔషధాలు మింగని వారు లేరు అనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువగా మోకాళ్ళ నొప్పులు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, థైరాయిడ్ సంబంధిత వ్యాధులతో రోగులు తీవ్ర ఇబ్బందులకు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉన్నారు. ప్రభుత్వ వైద్యశాలలలో వైద్యులతో పాటు అన్ని సౌకర్యాలు అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటు వైద్యశాలలో మాత్రం రోగులు ఉదయం వెళితే మధ్యాహ్నానికి బయటకు వస్తున్నారు. ప్రభుత్వ వైద్య అధికారులు ప్రస్తుత పరిస్థితులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించి, ముందు జాగ్రత్తలు తెలిపే విధంగా చర్యలకు ఉపక్రమించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోరాటం మీ నైజం.. సాధించడం మీ సామర్థ్యం...

కార్యకర్తలకు అండగా నిలవడం మీ వ్యక్తిత్వం

ధృవ తారగా ఎదిగిన బిఎంసి బిడ్డగా బి ఎన్ సి గా చరిత్రలో నిలవాలి

యారవ శ్రీనివాసులు ఏఎంసీ చైర్మన్






ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : పామూరు మండల రాజకీయాలను శాసించిన దివంగత బొల్లా మాల్యాద్రి చౌదరి కుమారుడిగా అదే స్థాయిలో పామూరు మండల రాజకీయాలను ప్రభావితం చేస్తూ, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, నమ్మిన పార్టీకి విజయాన్ని అందించి ముందుకు సాగుతున్న లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు, ట్రబుల్ షూటర్, కాబోయే ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు.సోమవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు మండల టిడిపి నాయకులు, కూటమి నాయకులు,






బిఎంసి అభిమానుల సమక్షంలో నరసింహారావు 40వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యారవ శ్రీను అత్యవసర పనిమీద బయట ప్రాంతంలో ఉన్నందున ఫోన్ ద్వారా బొల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్ రాజకీయాల్లో ఒక ఉన్నతమైన స్థానంలో బొల్లా ను చూడాలని కోరుకుంటున్నట్లు యారవ తెలిపారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రేపు తనకల్లులో ఉచిత గుండె వైద్య శిబిరం

తనకల్లు,(శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో రేపు అనగా 21.08.2024 వ తేదీ బుధవారం తనకల్లు లోని, మదనపల్లి రోడ్డులో గల సాదియా క్లినిక్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ సాదియా తెలిపారు. ఈ శిబిరం నందు ఉచితంగా బ్లడ్ షుగర్, బిపి , ఇసిజి , 2డి ఎకో చేస్తారని, గుండె నొప్పి, చాతి నొ ప్పి, గుండె దడ,ఆయాసం, కళ్లు తిరగడం,గుండెలో మంట,చాతి లో బరువుగా వుండటం, నిద్ర లో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్ళు వాపు రావడం,చమటలు పట్టడం మొదలగు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి వచ్చి చూపించు కోవాలని ఆమె అన్నారు. మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆస్పత్రి, అనంతపురం ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## డాక్టర్ మౌనిత పై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను ఉరితీయాలి

సామాజిక కార్యకర్త రుక్కు సయ్యద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : కోల్ కత్తా లో డాక్టర్ మౌమిత ఘటనపై దోషులను తక్షణం ఉరిశిక్ష విధించాలని కోరుతూ సామాజిక కార్యకర్త రుక్కు సయ్యద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆదివారం రాత్రి రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద ప్రముఖ న్యాయవాది పద్మావతి భావరాజు, బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అధికార లక్ష్మి, ప్రముఖ న్యాయవాది వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ నాయకురాలు అంగర సత్యప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణం దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం, హత్యను యావత్ దేశమంతా తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఒక డాక్టర్ గా సమాజానికి ఎంతో విలువైన సేవలు అందించాల్సిన మౌమిత జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరం హృదయ విధాయకరమన్నారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షంచాలని, వెంటనే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు విద్యార్థులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో ఐఎఎస్ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):స్థానిక స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఐఎఎస్, సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముద్దాడ రవిచంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వృద్ధులకు యాపిల్స్, బత్తాయిలు, బ్రెడ్లు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. మూల్ నివాసి పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు మార్గాని చంటిబాబు, అనుసూరి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగ్గా కొంకి రమేష్, బి వెంకటేశ్వరరావు, రేలంగి శేఖర్, గొల్ల సుబ్బారాయుడు, ఎస్ఐ అనుసూరి సత్యనారాయణ, బొల్లా శ్రీనివాస్, బీమన వెంకటేశ్వరరావు, వెలుగట్ల రామకిషోర్, మార్గాని వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యాపురం శ్రీ రాధాకృష్ణ మందిరంలో ఘనంగా గోపూజా మహోత్సవం



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : స్థానిక ఆర్యాపురంశ్రీకృష్ణ చైతన్య మిషన్, ఆశ్రమం, శ్రీ గౌరాంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా సోమవారం బలరామ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీల త్రిదండి స్వామి భక్తి వైభవ పూరీ గోస్వామి మహారాజ్, శ్రీల ఆచార్యదేవ శ్రీ త్రిదండి స్వామి భక్తి కమల గోవింద గోస్వామి మహారాజ్ దివ్య ఆశీస్సులతో శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహారాజ్ చేతులమీదుగా ఉదయం గోపూజ మహోత్సవం ఘనంగా జరిపారు. గోశాల నిర్వాహకులు, గోకుల్ టి వి ఎస్ అధినేత నారా వి వి సత్యనారాయణ, శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన గోపాలస్వామి, ఎస్బి మోటార్స్ అధినేత ఎం రంగప్రసాద్, పివిఎస్ కృష్ణారావు, పలువురు భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన భగవద్గీత పోటీలలో పాల్గొన్న 200మందికి సర్టిఫికెట్లు అందజేసినట్లు ఆశ్రమం ఇన్చార్జి శ్రీపాద హరిదాస్ బ్రహ్మాచారి తెలిపారు.

## గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

రాజమహేంద్రవరంలో అత్యాధునిక గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్

విజయ భారతి చెస్ట్ ఇనిస్ట్యూట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):రాజమహేంద్రవరంలో డాక్టర్ గౌతమి రెడ్డి గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రఖ్యాత వైద్య నిపుణులు, వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఇన్ పేషెంట్ రూమ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ప్రఖ్యాత వైద్యులు జిఎస్ఎల్ వైద్య సంస్థల అధినేత డాక్టర్ గన్ని భాస్కర్ రావు, డాక్టర్ వీర్రాజు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. రాజమహేంద్రవరంలో అత్యాధునిక గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి రావడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు.ఈ హాస్పిటల్ విశేష రీతిలో మంచి పేరు తెచ్చుకోవాలని, హాస్పిటల్ యాజమాన్యం మాజీ శాసనసభ్యులు, డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి, డాక్టర్ గౌతమ్ రెడ్డి లను అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రఖ్యాత వైద్యులు, వైద్య నిపుణులు, నగర ప్రముఖులు, రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అతిథులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ బివి రమణారావుకు శుభాకాంక్షలు తెలిపిన స్వయంకృషి నాయిబ్ రసూల్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండల నూతన తహసిల్దార్ గా నియమితులైన బివి రమణారావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

# సారా బట్టి పై పోలీసులు దాడి

-30 లీటర్ల సారా స్వాధీనం,2100 బెల్లపూట ధ్వంసం



కాకినాడ, (శుభోదయం న్యూస్) : కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గుర్రప్పాలెం రోడ్డులో అక్రమంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి రఘునాథరావు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఉదయం ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.సారా తయారు చేస్తున్న భట్టిపై దాడి చేసి, 30 లీటర్ల లైవ్ సారాను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా 17 డ్రమ్ములలో నిల్వ ఉంచిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.అక్రమ సారా తయారీకి పాల్పడుతున్న జియన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. జగ్గంపేట మండల పరిధిలో అక్రమంగా సారా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల పై అధికారుల ఆదేశాల మేరకు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రఘునాథ రావు హెచ్చరించారు.

# పంచలోహా విగ్రహాలు సమర్పణ



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : స్థానిక క్వారీ ఏరియా ఎమ్మెస్సార్ నగర్ లో ప్రసిద్ధి గాంచిన శ్రీ కళ్యాణి దేవి సమేత శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర



స్వామివారికి పంచలోహ విగ్రహాలను సమర్పణచే కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య సుశీలాదేవి, కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, కోడలు షర్మిల రెడ్డి, మనుమరాలుహంసినీ శ్రీయారెడ్డి, మనుమడు అభినవ్ సిద్ధార్థ్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. షర్మిల రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి దంపతులు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చ, సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఆకలి కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదు! - పోతుల



టంగుటూరు, (శుభోదయం న్యూస్): శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మాజీ శాసనసభ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త పోతుల రామారావు సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి కారణంగా ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకూడదనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. కనుక ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. గ్రూపుల వారీగా ఒక్కొక్కరి లక్ష్యం ఏమిటో అడిగి తెలుసుకుని వాటి నివృత్తికి ఉపాధ్యాయులు దోహదపడాలని సూచించారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు కాలేజీ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చిడిపోతు వెంకటేశ్వర్లు ఉన్నం వెంకట సుబ్బయ్య కారుమంచి సుబ్బారావు కళాశాల ప్రిన్సిపల్ టీ చక్రపాణి మరియు వారి అధ్యాపక సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

బిడ్డగా... సోదరుడిగా బాధ్యత తీసుకుంటా

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :మహిళల రక్షణకు తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) హామీ ఇచ్చారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలుగు మహిళలు ఎమ్మెల్యే వాసులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వారి ఆప్యాయత అనురాగాలు, వాత్సల్యానికి సంతోషించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మహిళలు అర్ధరాత్రి స్వేచ్ఛగా రోడ్డుమీద తిరగగలిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని మహాత్మా గాంధీ చెప్పారని, దురదృష్టవశాత్తు కోల్కతాలో జరిగిన వైద్యురాలిపై హత్యాచారఘటన చాలా బాధకలిగించిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో వంటి కార్యక్రమాలు చేపడుతున్నా కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళల పట్ల గౌరవం లేకుండా పలువురు మంత్రులు, నాయకులు ప్రవర్తించారని గుర్తు చేశారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. మార్పు మన ఇంటి నుంచే మొదలుకావాలని కోరారు. ప్రతి మహిళలో తల్లిని.. చెల్లిని.. అక్కను చూడాలని కోరారు. దీని కోసం రాజమండ్రి నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇంట్లో మీ పిల్లలకు మహిళలను గౌరవించడం నేర్పాలని తలిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. తనవంతుగా మహిళల రక్షణకు తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. టీడీపీ పార్లమెంటు మహిళా కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మహిళలకు భద్రత రక్షణ, గౌరవం పెరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళలు ఎంతో ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు కోసూరి చండీప్రియ, ద్వారా పార్వతి సుందరి, కప్పల వెలుగు కుమారి, తురకల నిర్మల, బోను ఈశ్వరి, మీసాల నాగమణి, అస్సరి, దొంగ నాగమణి, కర్ణం లక్ష్మీ నాయుడు, శ్రీలత, కోన సత్య, మోతా నాగమణి, లలిత, బూరా కల్పన, తుళ్లి పద్మ, మేరీ మాత, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నిర్దేశించిన సమయంలో అర్జీలు పరిష్కరించాలి

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్ ):నిర్దేశించిన సమయంలో చట్ట పరిధిలో సత్వరంగా అర్జీలు పరిష్కరించాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ



నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు చేశారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీతోపాటుగా అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) శ్రీ ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 30 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.ఈ ప్రజా సమస్యల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, ఇన్స్పెక్టర్( ఎస్.బి) సూరి అప్పారావు,

# భార్య ఇంటికి ఆభరణం!

తనకల్లు, ( శుభోదయం న్యూస్): భరించేది భార్య, బ్రతుకు నిచ్చేది భార్య, చెలిమి నిచ్చేది భార్య చేరదీసేది భార్య ఆకాశాన సూర్యుడు లేకపోయినా...ఇంట్లో భార్య లేకపోయినా...అక్కడ జగతికి వెలుగుండదు,ఇక్కడ ఇంటికి వెలుగుండదు. భర్త వంశానికి సృష్టికర్త మొగుడి అంశానికి మూలకర్త,కొంగు తీసి ముందుకేగినా... చెంగు తీసి మూతి తుడిచినా...ముడిచినా..తనకు లేరు ఎవరు సాటి ఇలలో తను లేని ఇల్లు... కలలో....ఊహకందని భావన... బిడ్డల నాదరించి... పెద్దల సేవలో తరించి భర్తని మురిపించి..మైమరపించి... బ్రతుకు మీద ఆశలు పెంచి... చెడు ఆలోచనలు త్రుంచి... భ్రమరం లా ఎగురుతూ... భర్త ను భ్రమల నుండి క్రిందకు దించుతూ... కళ్ళు కాయలు కాచేలా... భర్త జీవితాన పువ్వులు పూచేలా చేసిన జీతం లేని పని మనిషి. జీవితాన్ని అందించే మన మనిషి. ... ఏమిచ్చి తీర్చుకోగలం భార్య రుణం ఆమెకు భారం కాకుండా ఉండడం తప్ప.. ఒకరికి ఒకరు తోడు నీడ చిరకాలం. బిడ్డల బాధ్యతలు తీరాక వృద్ధాప్యంలో నూతన వసంతం తోడు నీడ బంధం. అదే భార్యకు మనమిచ్చే విలువైన ఆభరణం!

# కనుమరుగవుతున్న తెలుగు లిపి..




తనకల్లు, (శుభోదయం న్యూస్): అందమైన అక్షరమాల నా తెలుగు లిపి నేడు రాయడం గగనమైపోయే ఆంగ్ల భాష మోజులో అంతమై పోయే తెలుగులో రాయడం నేడు కష్టమయ్యే...తెలుగు పదాలను ఆంగ్లంలో రాస్తూ అద్భుతమైన లిపికి ఆదరణ తగ్గిందా వేల ఏండ్ల చరిత్ర నేడు కనుమరుగవుతూ సుందరమైన లిపి అదృశ్యమవుతుందా...భాషకు జీవము లాంటిది లిపి జాతి చరిత్రకు సాక్షీభూతంగా నిలుస్తూ తరతరాలకు సంస్కృతికి అద్దంలా ఉంటూ నేడు రాయడమే కష్టమై నిలిచింది...అచ్చుల హల్లుల ద్వయంతో విరాజిల్లుతూ గుణింత వత్తులతో సుసంపన్నమై నిలిచి గ్రంథాల్లో ముత్యాల తలంబ్రాలు మెరుస్తూ జగతిపుటలో ఆణిముత్యమై నిలిచింది నాలిపి...కాల గమనంలో మొనలు దేరినది లిపి అందమైన అక్షరముగా రూపుదిద్దుకుంది గుండ్రటి ఆకారముతో అందంగా వెలుగుతుంది అవనిలో అద్భుత లిపిగా ప్రసిద్ధి చెందే...తరతరాల చరిత్రకు చిహ్నంగా నిలబడే కావ్యమై కనకమై జగతిలో కళకళలాడే కవి చేతిలో అక్షరమై అజరామరంగా వ్యాపించే పుస్తక పుటల్లో సుందర దృశ్యంగా కనబడుతుంది...తెలుగు లిపి రాయడం నేడు కరిగిపోతుంది నేటి విద్యార్థులకది దూరమై పోయే ఆంగ్ల మధికమై మన లిపి నేడు ఆకృతి కోల్పోయే భావితరాలకు లిపి ఒక జ్ఞాపకంగా మిగిలిపోతుందా...తెలుగు రాయమంటే మాకు రాదంటూ శుద్ధమైన పదం ాయలేకపోతూనానా అవస్థలు పడుతున్న నా జాతి ఇకనైనా మేల్కొనకపోతే నా లిపి ఒక పురాతనం...

# వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించాలి

-తాసిల్దారులను డిడిఓ లగా నియమించాలి

-వీఆర్వోల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారులకు తాసిల్దార్లను డీడీవోగా నియమించి,బదిలీల విషయంలో పారదర్శకతతో వ్యవహరించాలని జిల్లా వీఆర్వోల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కూచిమంచి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సొంగా రాజు పేర్కొన్నారు. స్థానిక పిడింగొయ్యి సచివాలయం 4లో ఏర్పాటుచేసిన అధ్యక్ష కార్యదర్శులు సమావేశములో వారు మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థ పునర్మిర్మాణంలో వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించాలని, వీఆర్వోలు తమ ఎటెండెన్స్ ఒక్క ఏపీ.ఎఫ్.ఆర్.ఎస్ నందే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. వీఆర్వోలకె రేవెన్యూ విధులు కాకుండా ఇతర శాఖల పనులు అప్పగించరాదనే ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసే విధంగా ఉన్నతాధికారులను కోరాలని సూచించారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నంబర్ మంగ అప్పల నాయుడు, జిల్లా ట్రెజరర్ ర్యాలీ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ రాజా, జిల్లా ఉపాధ్యక్షులు కె. రామారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. ప్రకాష్, కొవ్వూరు డివిజన్ సెక్రెటరీ ఎం మధు, రాజమహేంద్రవరం డివిజన్ ప్రెసిడెంట్ ఏ. శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆదినారాయణ, జిల్లా నలుమూలల నుండి వచ్చిన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 21 నుంచి ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన రాముడు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఆగష్టు 20 నుంచి అక్టోబర్ 18 వరకూ ఇంటింటి ఓటరు గుర్తింపు, వత్యాసాలు, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు పరిశీలన , సిఫార్సు, ఓటరు ఫోటో గుర్తింపు, తప్పొప్పులు సరిచేసే ప్రక్రియ చేపట్టనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన రాముడు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ఎస్ఆర్ 2025 పై, టీచర్ల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా పై రాజకీయా పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యు అధికారి నరసింహులుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన రాముడు మాట్లాడుతూ, హేతుబద్ధత కలిగి ఉండేలా ఓటరు జాబితా, పోలింగు కేంద్రాల మార్పులు చేర్పులు చేపట్టే దిశలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఆగష్టు 20 నుంచి అక్టోబర్ 18 వరకూ ఇంటింటి ఓటరు గుర్తింపు, వత్యాసాలు, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు పరిశీలన , సిఫార్సు, ఓటరు ఫోటో గుర్తింపు, తప్పొప్పులు సరిచేసే ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆమేరకు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్స్ కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ఆగస్ట్ 21 నుంచి సెప్టెంబరు 21 వరకూ ఓటరు జాబితా ఇంటింటి సర్వే బి ఎల్ వో ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతీ ఏడాది ఓటరు జాబితా సమ్మర్ రివిజన్ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. బూత్ వారీగా పోలింగు ఏజెంట్స్ నియమించడం వల్ల వలస వెళ్లిన వారిని, మరణించిన వారిని, ఒకే పోలింగ్ కేంద్రములో ఆకుటుంబానికి చెందిన వారు ఉండేలా క్షేత్ర స్థాయి పరిశీలనలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమీకృత ఓటరు జాబితా రూపకల్పన అక్టోబరు 1 న ప్రకటించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితా అక్టోబర్ 19 నుంచి 28 వరకు పరిశీలించడం జరుగుతుందన్నారు. అక్టోబరు 29 మంగళవారం డ్రాఫ్ట్ రోల్ ప్రకటించి, అదే రోజు నుంచి నవంబర్ 28 వరకూ క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ స్వీకరించడం జరుగుతుందన్నారు. క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కోసం రెండు శనివారాలు, రెండు ఆదివారాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తామని జెసి చిన రాముడు తెలియ చేశారు. డిసెంబర్ 24 లోగా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిష్కరించి 2025 జనవరి ఒకటవ తరగతి సప్లిమెంటరీ జాబితా తో కూడిన సిద్ధం చేసి జనవరి 5వ తేదీన తుది ఓటర్ జాబితా ప్రకటిస్తామన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియ :

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ చిన రాముడు తెలిపారు. కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి ,పశ్చిమగోదావరి, ఏలూరు, అల్లూరి సీతారామ రాజు జిల్లాల కలెక్టర్లను ఉపాధ్యాయ ఓటర్ల గుర్తింపు, ఓటరు జాబితా రూపకల్పన పై ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఫారం 19 ద్వారా ఓటు హక్కు దరఖాస్తు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 18వ తేదీన డ్రాఫ్ట్ రోల్ సిద్ధం చేసి , సెప్టెంబర్ 24న డ్రాఫ్ట్ రోల్ ప్రకటించడం జరుగుతున్నారు. వాటిపై అభ్యంతరాలను, క్లెయిమ్ లను సెప్టెంబరు 24 నుంచి అక్టోబర్ 15 వరకు స్వీకరిస్తామన్నారు. అక్టోబర్ 30న ఆయా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిష్కరించి , నవంబర్ 6న ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన వారి తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, రాజకీయా పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ ఎన్ . శ్యామ్ రమేష్, సిపిఎమ్ పి. రామకృష్ణ, వైయస్సార్ సిపి ఎస్ .అనిల్ , డిప్యూటీ తహసీల్దార్ గిరీష్ కుమార్ లు హాజరయ్యారు.

# వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించాలి

## తాసిల్దారులను డిడిఓ లగా నియమించాలి

## వీఆర్వోల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారులకు తాసిల్దార్లను డీడీవోగా నియమించి,బదిలీల విషయంలో పారదర్శకతతో వ్యవహరించాలని జిల్లా వీఆర్వోల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కూచిమంచి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సొంగా రాజు పేర్కొన్నారు. స్థానిక పిడింగొయ్యి సచివాలయం 4లో ఏర్పాటుచేసిన అధ్యక్ష కార్యదర్శులు సమావేశములో వారు మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థ పునర్నిర్మాణంలో వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించాలని, వీఆర్వోలు తమ ఎటెండెన్స్ ఒక్క ఏపీ.ఎఫ్.ఆర్.ఎస్ నందే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. వీఆర్వోలకె రేవెన్యూ విధులు కాకుండా ఇతర శాఖల పనులు అప్పగించరాదనే ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసే విధంగా ఉన్నతాధికారులను కోరాలని సూచించారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నంబర్ మంగ అప్పల నాయుడు, జిల్లా ట్రెజరర్ ర్యాలీ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ రాజా, జిల్లా ఉపాధ్యక్షులు కె. రామారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. ప్రకాష్, కొవ్వూరు డివిజన్ సెక్రెటరీ ఎం మధు, రాజమహేంద్రవరం డివిజన్ ప్రెసిడెంట్ ఏ. శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆదినారాయణ, జిల్లా నలుమూలల నుండి వచ్చిన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైల్డ్ లైఫ్ ఫోటో ఎగ్జిబిషన్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల



రాజమహేంద్రవరం రూరల్,(శుభోదయం న్యూస్): రాజమండ్రి గోదావరి మల్లిగా సత్రంలో గోదావరి వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైల్డ్ లైఫ్ ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ హాజరయ్యారు. ఎగ్జిబిషన్లో ఫోటోలు ఆసక్తిగా తిలకించి ఫోటో తీసిన వారిని అభినందించారు. అనంతరం గోదావరి వైల్డ్ లైఫ్ సొసైటీ వాళ్ళు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని సత్కరించి చిత్రపటం బహుమతిగా అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని విధాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా...

## -సీసీ రోడ్డు నిర్మాణ పనులు

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల



రాజమహేంద్రవరం రూరల్, (శుభోదయం న్యూస్): రాజానగరం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రూ.2.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే గాదరాడ నుండి నందరాడ వరకు సిమెంట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బలరామ కృష్ణ శంకుస్థాపన చేసారు. అనంతరం శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాముడు మాట్లాడుతూ తన నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి లో ముందుకు పోవటానికి తనవంతు కృషి చేస్తా అని అన్నారు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తో పాటు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# హీరో 'నార్నె నితిన్' ఆయ్'సినిమా విజయోత్సవ వేడుకలు ....




ఒంగోలు, (శుభోదయం న్యూస్): సంచలనాత్మక బ్లాక్ బస్టర్ మూవీ "ఆయ్" చిత్రం హీరో నార్నె నితిన్ ఒంగోలు వస్తున్న సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు ఆయన మిత్రుడు మారెళ్ళ అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివం శరణాలయంలోని వృద్ధులకు మూడు పూటలా పౌష్టికారంతో కూడిన భోజనంతో పాటు శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా ఒంగోలు నగరంలో అనాధలకు యాచుకులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు మాట్లాడుతూ హీరో నితిన్ యువతను ఆకర్షించే విధంగా మంచి చిత్రాలు తీస్తున్నారని ఆయ్ సినిమా అందరికీ నచ్చే విధంగా ఉందని అందుకే సినిమా బ్లాక్ బస్టర్ అయింది అని. కుటుంబ సమేతంగా చూడ దగ్గ సినిమా అని అందరు ఆయ్ చిత్రం చూసి ఆదరించాలని కోరారు భవిష్యత్తులో మంచి సినిమాలు తీసి స్టార్ హీరోగా ఎదగాలని కోరారు. ప్రజా కవి డాక్టర్ మొగిలి దేవప్రసాద్ మాట్లాడుతూ ఆయ్ సినిమా చాలా బాగుందని కథ నితిన్ నటన చాలా బాగుంది అన్నారు. హీరో నితిన్ ఒంగోలు రవి ప్రియ మాల్ కి వస్తున్న సందర్భంగా సేవా కార్యక్రమాల ద్వారా అనాధలకు అన్నదానం ఏర్పాటు చేసి మానవత్వం చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. శివం పౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి. భారత ప్రజాతంత్ర యువజన సంఘం నాయకులు అవిశా హరీష్. కొమ్మి శ్రీనివాసరావు. చిన్ని తదితరులు పాల్గొన్నారు.




# అనాలోచిత నిర్ణయాల వల్లే డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది

## -మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ




రాజమహేంద్రవరం,(శుభోదయం న్యూస్): స్పిల్ వే పూర్తి చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న అనాలోచితం నిర్ణయాల వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని, ఈ ప్రాజెక్టులో వచ్చే ఆదాయాన్ని గురించి మాత్రమే ఆలోచించి చంద్రబాబు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మాజీ మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరం, శుభోదయం, న్యూస్: 2016లో వరద మళ్లింపు కోసం స్పిల్ వే పనులు చేయకుండా కాఫర్ డ్యాం పనులు చేపట్టడం వల్లే డయాఫ్రం వల్ల దెబ్బతినిందని అంతర్జాతీయ నిపుణులు కమిటీ బృందం తేల్చిందన్నారు. దయా ఫ్రమ్ వాల్ సామర్థ్యం పట్టించుకోకుండా ఎగువ కాఫర్ డ్యాం పనులు చేపట్టడంపై అంతర్జాతీయ నిపుణుల కమిటీ విస్మయం వ్యక్తం చేసిందన్నారు. ప్రధాన డ్యామ్ ప్రాంతం మరింత కోతకు గురి కాకుండా, 2020లో మాజీ సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మూడు అంతర్జాతీయ నిపుణుల కమిటీ బృందం పనులు ఒకేసారి చేపట్టడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఇరిగేషన్ శాఖ మంత్రి ఒప్పుకున్నారని తెలిపారు. ఢిల్లీలో వైయస్ జగన్ ధర్నా చేశారని, అనంతరం మదనపల్లిలో ఫైల్స్ కాలిపోయాయని అన్నారు. పోలవరం వాస్తవాలను అంతర్జాతీయ నిపుణుల కమిటీ చెప్పిన వెంటనే ధవళేశ్వరం ఆర్ అండ్ ఆర్ కార్యాలయంలో ఫైల్స్ కాలిపోయాయన్నారు. ఇప్పటికే వైఫల్యం చెందిన ప్రభుత్వం కేవలం ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనకున్న మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. చంద్రబాబు కేంద్రంతో అలయన్స్లో ఉన్నారని, కొట్లాది రూపాయలు కేంద్రం నుంచి తీసుకొస్తారని ప్రజలు భావిస్తున్నారన్నారు.ప్రజలకు మంచి చేయలేక ప్రతిపక్షాలను టార్గెట్ చేసుకొని ఈ ప్రభుత్వం నడుస్తోందని, ఈ పద్ధతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సూచించారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఏం ప్రచారం చేశారో వాటిని అధికారంలోకి వచ్చి ఒకటి కూడా నెరవేర్చటం లేదన్నారు. ప్రజలను మోసం చేయటానికి ప్రభుత్వం పేద అరుపులు అరుస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చటానికి తనకున్న మీడియా బలాన్ని ఉపయోగిస్తోందన్నారు. దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో రాష్ట్రం కోల్పోయిన ఆదాయం పోలవరం పూర్తి అయితే వస్తుందని ఆశించామన్నారు. బిజెపి, కాంగ్రెస్ లు రాష్ట్రాన్ని విడదీసేది సమయంలో పదేళ్ల ప్రత్యేక హెరీదా ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులు ఇచ్చి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2016 మే 2న పోలవరం పనులు ప్రారంభించిన సమయంలో చంద్రబాబు ఈ ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రమే చేపడుతుందని ప్రకటించారని గుర్తు చేశారు. పోలవరంలో లాభాలు సంపాదించాలని మాత్రమే చంద్రబాబు ఆలోచించారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు స్పెషల్ కేటగిరి స్టేటస్ కు బదులు ప్రత్యేక ప్యాకేజ్ తీసుకున్నారని, చంద్రబాబు నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలు ఎంతో నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరంలో అద్రస్తోపాటు పోలవరం ప్రాజెక్టులో ప్రధానంగా ఆర్ అండ్ ఆర్ గురించి కూడా ఆలోచించాలన్నారు. కాపర్ డ్యామ్ చేపట్టే నాటికే స్పిల్ వే పూర్తయి ఉండాలన్నారు. కాపర్ డ్యామ్ పూర్తి కాకుండానే డయాఫ్రమ్ వాల్ పనులు ప్రారంభించారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు ను చంద్రబాబు ఏటీఎంలా వాడుకుంటున్నారని ప్రధాని మోడీ నేరుగా ఆరోపించారని అన్నారు. చంద్రబాబు తీసుకున్న అనాలోచితం నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రం భారీగా ప్రజాధనాన్ని నష్టపోయిందన్నారు. చంద్రబాబు ఈ ప్రాజెక్టులో వచ్చే ఆదాయాన్ని గురించి మాత్రమే ఆలోచించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, స్పిల్ వే పూర్తి చేయకుండా చంద్రబాబు అనాలోచితంగా తీసుకున్న చర్యల వల్లే డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని చెల్లుబోయిన వేణు ఆరోపించారు.

## టంగుటూరు జూనియర్ కాలేజీలో

# రాఖీ పౌర్ణమి వేడుకలు!



టంగుటూరు(శుభోదయం న్యూస్): విశ్వంలోని మానవత్వం మాటల్లోని మధురత అంతా రాజయోగం ద్వారానే సాధ్యపడుతుందని స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ నిర్వాహకులు బ్రహ్మ కుమార్ కేశవ అన్నారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా టంగుటూరు జూనియర్ కాలేజీ ఆవరణంలో



జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశ్వంలో సర్వ మానవులకు సోదర భావన కలిగి ఉండటమే రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యత అన్నారు. ఈ యూ సందర్భంగా అందరికీ రక్షాబంధన్ కట్టి స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమార్ కోటేశ్వరరావు మరియు కాలేజీ ప్రిన్సిపల్ టీ చక్రపాణి వారి అధ్యాపక సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇదిలా ఉండగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ కార్యాలయంలో ఎంఈఓ కార్యాలయంలో మరియు టంగుటూరు గవర్నమెంట్ హై స్కూల్ తదితర ప్రాంతాల్లో ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బ్రహ్మ కుమార్ కేశవ తెలిపారు.

## శ్రీ శారదా విద్యా మందిర్ హై స్కూల్లో

# రక్షాబంధన్ వేడుకలు

తనకల్లు, (శుభోదయం న్యూస్ ): ములకలచెరువులోని శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోమవారం రక్షాబంధన్ (రాఖీ పండుగ) వేడుకలు కరస్పాండెంట్ సనత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అక్క తమ్ముడు అన్నా చెల్లెలు ఆత్మీయతకు అనురాగానికి ప్రతీక గా రాఖీ పండుగ జరుపుకుంటామని ఆయన అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన దారపనేని రాజేంద్ర ప్రసాద్ ధర్మపత్ని అన్నపూర్ణ దంపతుల ఏకైక కుమార్తె పవిత్రను పీజీ పల్లి మండలం చిరుకూరి వారి పల్లె గ్రామ వాస్తవులు చిరుకూరి వెంకటేశ్వర్లు, ధర్మపత్ని వెంగళమ్మ దంపతుల ఏకైక కుమారుడు శ్రీనివాసుల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి చిరుకూరి వారి పల్లె గ్రామంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. వేద పండితులు విరపు కుమారస్వామి వేదమంత్రాల నడుమ మంగళ హారతుల మధ్య వధూవరులకు వివాహము జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మ దంపతులు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్,తిరివీధీ వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, చిరుకూరి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# అన్న చెల్లెలి అనుబంధానికి ప్రతి రూపం ప్రతీక రక్షా బంధన్....



దోమ, (శుభోదయం న్యూస్ ):రాఖీ పౌర్ణమి సోదరి సోదరుల అనుబంధ శుభ సూచకంగా జరుపుకునే పండగ రాఖీ పండగ, రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండగను కొన్ని ప్రాంతాలలో రావణ పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్న చెల్లెళ్లు లేదా అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమ నురాగాలకు శుభ సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖి అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్లు జరుపుకునే మహొత్తరమైన పండగ.చెల్లి తన అన్నయ్య మహొన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేది రాఖీ...

## తోకల వారి పెళ్లి సందడిలో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువు గ్రామ సర్పంచ్ తోకల బాలయ్య మనవడు గంగరాజు వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి,మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి,మేకల నాగూరు యాదవ్,కాకర్ల వెంకటేశ్వర్లు, కటికల వెంకటరత్నం, సర్పంచ్ లు స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, తాతపూడి సురేష్,జేమ్స్,గోబ్బెళ్ల శ్రీను, నాని, గంజి రవీంద్ర రెడ్డి, రంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ దామోదర్ ని కలిసిన బిజెపి నాయకులు



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ప్రకాశంజిల్లా ఎస్పీ దామోదర్ గారిని సోమవారం మర్యాదపూర్వకంగా కనిగిరి బి. జె.పి నాయకులు కలిసారు.వీరిలో బి.జె.పి. ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్ మరియు ఇతర బి.జె.పి నాయకులు ఎస్పీ గారి నీ కలిసి పుష్పగుచ్చం అందచేశారు.

## తాసిల్దార్ బివి రమణారావుకు శుభాకాంక్షలు తెలిపిన గుంట గాని పేతురు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల నూతన తహసిల్దార్ గా నియమితులైన బివి రమణారావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంట గాని పేతురు, సంఘ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడిగుంపల నాయిబ్ రసూల్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# తల్లీ మమ్మల్ని మన్నించు!

తనకల్లు, (శుభోదయం న్యూస్):
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా నిస్సహాయతకు
క్షమించు!
నలుగురినీ కాపాడేందుకు
నిద్రాహారాలు మరిచి
సేవలందిస్తున్న నిన్ను..
అదే నలుగురూ కలిసి
క్రూరంగా చెరిచి
చంపేస్తూంటే
చూస్తూ ఊరికే ఉన్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా చేతకానితనాన్ని
క్షమించు!
ముప్పైఆరుగంటలు
ఇంటి మొహం చూడకుండా
పేషంట్లను కాపాడుతున్న
నిన్ను..
అర్ధరాత్రి దాటాక అసురులు
చిత్రహింసలు పెడుతూంటే
ఆర్తనాదాలు వినక
నిద్రపోయాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా మొద్దునిద్రను
నువ్వేవదిలించు!
పగిలిన కళ్ళద్దాలు గుచ్చుకొని
నీకళ్ళలోంచి కారిన రక్తం
వైతరిణిలా భయపెడుతోంది..
పటపటమని విరిగిన
నీ ఎముకల శబ్దం మాకు
గుండె పగిలేలా చేస్తోంది..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా పిరికితనాన్ని గమనించు!
గజానికొక్క గాంధారీపుత్రుడు
వలపన్ని చెరపడుతోంటే
కాపాడేందుకు రాడే
అర్జునుడు..
ద్రౌపతి మాన సంరక్షణకు
చీరలిచ్చి కాపాడిన కృష్ణుడు
ఎందుకనో తనని
వదిలేశాడు..
తల్లీ మమల్ని మన్నించు!
నీ రక్షణకు నువ్వే నడుంకట్టు!
భగతసింగ్ పక్కింట్లో
మాత్రమే
పుట్టాలని కోరుకొనే
కరుడుకట్టిన స్వార్ధపరులం..
నువ్వు మాఇంట్లో పుట్టిన
ఆడబిడ్డ కానందుకు
సిగ్గులేకుండా
సంతోషిస్తున్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా స్వార్ధాన్ని దయతో
క్షమించు!
సరిహద్దులో సైనికుడు
ఆదమరిచి నిద్రిస్తే
దేశరక్షణకే అది
పెనుప్రమాదం..
విరక్తిచెందిన వైద్యుడు
తెల్లకోటు స్టెతస్కోపు విసిరేస్తే
లోకానికే ప్రళయమని
తెలియనోళ్ళం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా నిరాసక్తతను నువ్వే
వదిలించు!
పూల పరిమళాలను
ప్రపంచానికి అందివ్వాలని
ప్రయత్నిస్తుంటే నువ్వు..
వేర్లతోసహా నరికేసి
చెట్టును కూల్చే రాక్షసులను
జాగ్రత్తగా మేము
కాపాడుతున్నాం..
తల్లీ మమ్మల్ని మన్నించు!
మా నిర్లిప్తతకు మొహంపై
ఉంచు!
...కలకత్తా క్రూరత్వానికి
కన్నీళ్ళతో
...కన్నుమూసిన
చిట్టితల్లికి అశ్రునివాళితో
మీ. రవీంద్ర



## బొల్లా నరసింహారావును (బి ఎన్ సి) గజమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దోలా శేషాద్రి బ్రదర్స్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, శ్రీ మహాలక్ష్మి మిల్క్ ప్రోడక్ట్ అధినేత బొల్లా నరసింహారావు 40వ జన్మదిన వేడుకలు



స్థానిక శేష మహల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి, డోల శ్రీనివాస్ లు బొల్లాను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఘనంగా రాఖీ వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా రాఖీ వేడుకలు జరిగాయి అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పెద్దపల్లి అంగన్వాడి కేంద్రం చిన్నారులు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కు రాఖీ కట్టి దీవెనలు అందుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ వెలకట్టలేని బంధాలను అనుబంధాలను గుర్తు చేసేది రక్షాబంధన్ అని ఈ రక్షా బంధన్ వేళ వయసుతో సంబంధం లేకుండా బీద గొప్ప అన్న బేధం లేకుండా సోదరులు చల్లగా ఉండాలనీ సోదరీమణులు అందరూ తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ అంగన్వాడి చిన్నారులు టీచర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): ముత్తారం మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.ఆదివారం అర్ధరాత్రి సమయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మండల కేంద్రంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ముత్తారం మండల కేంద్రంలో గంట భీమయ్య అనే వ్యక్తి వద్ద అక్రమంగా ఉన్న 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. గంట భీమయ్య పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## కర్కనాగరాజుకు రాఖీ కట్టిన విజయారెడ్డి



హైదరాబాద్, (శుభోదయం న్యూస్) : రాఖి పండుగను పురస్కరించుకొని ఈరోజు టీపీసీసీ ప్రధానకార్యదర్శి, ఖైరతబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి శ్రీమతి పి.విజయారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు, అనంతరం విజయారెడ్డి కర్క నాగరాజుకు రాఖి కట్టింది.విజయారెడ్డి అక్క ఆశీస్సులు తీసుకున్న కర్క నాగరాజు మాట్లాడతు సోదరుడు మరియు సోదరి మధ్య బంధం విడదీయరానిది. ఇది ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ బలంగా పెరిగే ప్రేమతో వారి హృదయాలను బంధించే తంతు. తోబుట్టువుల ప్రేమ ఉత్తమమైన ప్రేమ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీకాంత్ యాదవ్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాను ప్రశాంతంగా ఉంచడమే లక్ష్యం




యాడికి, (శుభోదయం న్యూస్): అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా శ్రీ పి.జగదీష్ ఐ పి ఎస్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటైన బేసిక్ పోలీసింగ్ లో భాగమైన అంశాలపై దృష్టిపెడతామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పట్ల ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు మరింత సేవలు అందేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తాం. నిష్పక్షపాతంగా, చట్టపరంగా వ్యవహరిస్తామన్నారు. ఎవరైనా విఘాతం కల్గిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని... గంజాయి, సైబర్ నేరాల నియంత్రణలపై చట్టపరమైన గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి అక్రమ రవాణాదారులు, విక్రేతలు, వినియోగదారులను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తాం. క్షేత్రస్థాయిలో మహిళా సమస్యలను గుర్తించి తగు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వాళ్లకు..వాళ్ల యెడల నేరాలకు పాల్పడిన వాళ్లను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో పని చేస్తున్న హోంగార్డుల నుండీ పోలీసు సిబ్బంది, అధికారులు మరియు వారి కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసులకు అవసరమైన సంక్షేమ చర్యలను తీసుకుంటాం. ప్రజలతో మమేకమై మెరుగైన సేవలు అందిస్తూ పోలీసుశాఖ పట్ల విశ్వాసాన్ని, ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు.

## శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు



యాడికి, (శుభోదయం న్యూస్ ):మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో వెలసిన రాఘవేంద్ర స్వామి మఠం నందు ఆరాధన మహోత్సవాలు జరుపుతున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమాలు మంగళవారం మొదలయ్యి గురువారం వరకు మూడు రోజులు ఆరాధన మహోత్సవాలు ఉంటాయని తెలిపారు. 20వ తేదీ మంగళవారం ఉదయం ఐదు గంటలకు నిర్మల్య విసర్జనం,వేద పారాయణం,అష్టోత్తర పారాయణం సహిత క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజ, అలంకారం, తులసి అర్చన, అష్టోదకం, మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం జరుగునని తెలిపారు.21వ తేదీ ఉదయం ఐదు గంటలకు నిర్మల్య విసర్జనం, శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనముకు పురుషసూక్త విధానమున పంచామృత అభిషేకము,విశేష అలంకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1 గంటలకు భక్తులకు,పుర ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. 22వ తేదీ గురువారం ఉదయం ఐదు గంటలకు నిర్మల్య విసర్జనం, వేద పారాయణం,అష్టోత్తర పారాయణం, సైత శిరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజ, అలంకారం, తులసి అర్చన, అష్టోదకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం జరుగునని తెలిపారు.పై కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలియజేశారు.

## మహిళలల జోలికొస్తే ఉరిశిక్ష విధించాలి

# చట్టాలు కఠిన తరం కావాలి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్),మహిళలపై హత్యలు అత్యాచారాలు ఆగాలంటే ప్రభుత్వం వెంటనే దోషులను ఉరితీయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమీ, పామూరు మండల ఐద్వా అధ్యక్షురాలు జి భానుమతి అన్నారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, కనిగిరి బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపశ్చిమ బెంగాల్లోని కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై హత్య, అత్యాచారాన్ని చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. దేశంలో ప్రజల ప్రాణాలు కాపాడే మహిళా వైద్యులకు రక్షణ కరువైందన్నారు. దుర్మార్గంగా హత్య చేసిన వారిని ఆ రాష్ట్ర ప్రభుత్వం కాపాడటం సిగ్గుచేటని, దోషులను కఠినంగా శిక్షించకుండా వారికి మద్దతు తెలిపినవరికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించి వారి తల్లి తండ్రులకు చెప్పడం, దోషులను శిక్షించకుండా కాపాడే ప్రయత్నాన్ని చేయడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే న్యాయ విచారణ జరిపించి దోషులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిర్భయ చట్టాలు చేసినా మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు తగ్గలేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని న్యాయ విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే.మాల్యాద్రి,జెవివి కే శంకర్ ,ఐద్వా మండల అధ్యక్షురాలు భానుమతి ,.షేక్ మదారమ్మ, షేక్ ఖాదర్బీ, మస్తా న్ బీ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొల్లా నరసింహారావును (బి ఎన్ సి) గజమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, శ్రీ మహాలక్ష్మి మిల్క్ ప్రోడక్ట్ అధినేత బొల్లా నరసింహారావు 40వ జన్మదిన వేడుకలు స్థానిక శేష మహల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు బొల్లాను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, సిద్ధవటం తిరుపతయ్య, బత్తుల నాగేశ్వరరావు, పాలపర్తి రమణయ్య పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దద్దాల నారాయణ యాదవ్ కు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన గాయకవాడ సుభాషిని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ మహిళా నాయకురాలు



గాయక వాడ సుభాషిని, ఓరుగంటి పద్మ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్ కు రాఖీ కట్టి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల మంజు భార్గవి పలువురు మహిళలు పాల్గొన్నారు.

# 28 లక్షల రూపాయలు దొంగిలించిన నిందితులు అరెస్ట్...



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బజార్ మెయిన్ రోడ్ 28 లక్షల రూపాయల దొంగలించుకుని పోయిన విషయంలో నమోదు చేసి రామగుండము సిపి శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి ఆదేశాల ప్రకారం మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ పర్యవేక్షణలో, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య అధ్వర్యంలో నిందితులను పట్టుకోవడం కోసం నాలుగు ప్రత్యేక మైన పోలీస్ టీం లను ఏర్పాటు చేసి నిందితులు ప్రయాణించిన మార్గాలలోని సిసి టివి ఫుటేజ్ లను పరిశిలించి వాటి ఆధారంగా ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి అట్టి కేసు లో నలుగురు నేరస్తులను పట్టుకోవడం జరిగింది సిపి వివరాలు వెల్లడించడం జరిగింది.



1.పటాలవత్ దాసు,2.జోగు ఏ పోతలు శివ,3.ముప్పూరు రాజు,4.పండుగ రాజు, అను వ్యక్తులుగా గుర్తించారు.పట్లవాత్ దాసు అనే వ్యక్తి గతంలో ఫిర్యాది అయిన బిపిన్ కుమార్, హైదరాబద్ అనే వ్యాపారి వద్ద కార్ డ్రైవర్ గ పని చేసినాడు, అదే సమయంలో వారు కలెక్షన్ కోసం ఎక్కడెక్కడికి వెళ్తారు, డబ్బులు పెద్ద మొత్తం లో కలెక్షన్ చేస్తరు అనే విషయం తెలిసి డబ్బు దొంగలించి జీవితం లో త్వరగా స్థిర పడొచ్చు అనే దురుద్దేశ్యం తో తను డ్రైవర్ గా పని మానేసే ముందు పైన తెలిపిన కార్ యొక్క కీ యొక్క నకిలీ ని తయారు చేసుకుని, తనకు స్నేహితులైన మిగిలిన జోగు పోటలు శివ, ముప్పురు శివ మరియు పండుగ రాజు, ల తో కలిసి తేది 16.08.2024 నాడు కార్ హైదరాబాద్ నుండి బయలు దేరింది తెలుసుకుని అదే రోజు రాత్రి మంచిర్యాల లో కలెక్షన్ కి వచ్చిన వారు తరచు బస చేసే లాడ్జి కి దగ్గరలో గుడిలో రాత్రి కి ఉండి తెల్లవారి ఇద్దరిద్దరుగా రెండు బైక్ లలో విడిపోయి డబ్బులున్న కార్ ను వెంబడిస్తూ బెల్లంపల్లి లో టిఫిన్ సెంటర్ ముందు నిలిపి ఉంచగా శివ మరియు దాసు లు బైక్ పై హెల్మెట్ , మాస్క్ ధరించి వచ్చి వారివద్ద ఉన్న నకిలీ కీ ని ఉపయోగించి కార్లోంచి కలెక్షన్ డబ్బులున్న బ్యాగ్ ని దొంగలించుకుని పోయినారు. తరువాత వారు పాత బెల్లంపల్లి శివార్లలో గల అడవిలో తలదాచుకుని. ఈరోజు ఉదయం టిఫిన్ చేయడానికి మరియు పరిస్థితి ని బట్టి హైదరాబాద్ వెళ్ళిపోడానికి అని బెల్లంపల్లి కి వస్తుండగా, ప్రభుత్వ కళాశాల బెల్లంపల్లి బస్తి మూల వద్ద పోలీస్ వారు వాహనాల తనిఖి చేస్తుండగా డబ్బు బ్యాగులతో బైక్ ల పై వస్తు పట్టు బడ్డారు.పట్టు బడిన నలుగురు నిందితుల్లో దాసు అనే వ్యక్తి గతం లో ఓనర్ వద్ద డ్రైవర్ గా పనిచేసిన అనుభవం ఉన్నందున మిగిలిన ముగ్గురితో ప్లాన్ చేసికొని కార్ ని ఫాలో అయి దొంగతనం చేసిన నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యహరించిన బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, కానిస్టేబుల్ ఐ.మల్లేశం, మంచిర్యాల సిసిఎస్ కానిస్టేబుల్స్ సతీష్ మరియు శ్రీనివాస్ ను సిపి క్యాష్ రివార్డ్ అందజేసి, అభినందించారు.


# 185వ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా సంబరాలు




ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) :బెల్లంపల్లి నియోజకవర్గంలో ఈరోజు బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి కేక్ కట్ చేసి 185 వ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత జ్ఞాపకాలకు సజీవ సాక్షం ఫోటో గ్రఫీ అని ఫోటోగ్రఫీ గురించి ఎంత గొప్పగా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంభాల రాజేష్,బెల్లంపల్లి ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వేణు,జిల్లా కార్యదర్శి శివాని శంకర్,పట్టణ సలహాదాలు పట్నం చక్రధర్,పట్టణ కోశాధికారి మడుపు విక్రమ్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నస్పూరి సందీప్,సభ్యులు రఘు,రుకుం ప్రసాద్, ప్రేమ్,జాబిల్లి రాము,బాపన్న, మహేందర్,వేణు,తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ వర్గీకరణ పై పునః పరిశీలించండి!

## రాష్ట్ర దళిత రైట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు తుల్లి బిల్లి అశోక్ బాబు



టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై పునః పరిశీలించాలని దళిత రైట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి అశోక్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ 2011 లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుత సంవత్సరం 2024 లెక్కల ప్రకారం శాస్త్రీయ పద్ధతుల్లో జరిగితే తమకు అభ్యంతరం లేదన్నారు. జనాభా లెక్కలు తీయకుండా రిజర్వేషన్ వర్గీకరణ చేస్తామంటే తమ వ్యతిరేకత తప్పదన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతం పెంచాలని క్రీమ్ లేయర్ పద్ధతిని ఎస్సీ ఎస్టీలకు ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తున్నామన్నారు. 1991-92 మండల కమిషన్ సిఫార్సులతో రిజర్వేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. స్వతంత్రానికి పూర్వం నుండి అస్పృశ్యత ఆధారంగా అభివృద్ధి ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీలకు తీసుకువచ్చిన రిజర్వేషన్లు ఆర్టికల్ 341 క్లాస్ నంబర్ మూడు ప్రకారం ఎస్సీ ఎస్టీలను వర్గీకరించే అధికారం లేదన్నారు. కనుక ఈ విషయాన్ని పరిశీలించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అశోక్ కోరారు.

## బి ఎల్ ఓ ల పెండింగ్ బకాయిలు చెల్లించాలని వినతి




యాడికి, (శుభోదయం న్యూస్ ):మండలంలోని తహసిల్దార్ కార్యాలయం నందు యాడికి మండల బూత్ స్థాయి అధికారులు వారికి రావలసిన గత రెండున్నర సంవత్సరాల గౌరవ వేతనం కొరకు డిప్యూటీ తహసీల్దార్ వై బాలమ్మ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది. సాధారణ ఎన్నికలలో అహర్నిశలు కష్టపడినప్పటికీ బి ఎల్ ఓ లకు గౌరవ వేతనం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తక్కువ ధరలకే బియ్యం, కందిపప్పు పంపిణీ : జెసి చిన రాముడు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : ప్రభుత్వం వారు వినియోగదారులకు తక్కువ ధరకు బియ్యం మరియు కందిపప్పు అందించాలనే ఉద్దేశంతో జిల్లాలో రైతు బజార్లు, స్పెషల్ కౌంటర్లు యందు మరోసారి కందిపప్పు మరియు బియ్యం ధరలు తగ్గించి అందుబాటులోకి తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన రాముడు పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాలు, ఇతర సమన్వయ అధికారులతో జెసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి ఎస్.చిన రాముడు మాట్లాడుతూ, జిల్లాలో నాణ్యమైన నిత్యావసర వస్తువుల తగ్గింపు ధరలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఉల్లి ధర పెరుగుదల దృష్ట్యా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం, నివేదిక అందచేయాలని ఆదేశించారు. "సరసమైన ధరలలో నాణ్యమైన సరుకుల అమ్మకం" అను బ్యానర్ అన్ని రైతులుజార్లు మరియు స్పెపల్ కౌంటర్లు యందు ప్రదర్శించవలసిందిగా ఆదేశాలు జరిగేసారు. ఇప్పటివరకు జిల్లాలో 113 ప్రత్యేక కౌంటర్లు ప్రారంబించి, సదరు కాంటర్లు ద్వారా అమ్మకములు జరుగుచున్నారు. కందిపప్పు (దేశవాళి) బహిరంగ మార్కెట్ ధర రూ.165, తగ్గించిన కిలో ధర రూ. 150, బియ్యం (స్టిమ్) బహిరంగ మార్కెట్ ధర రూ.55 , తగ్గించిన కిలో ధర రూ. 48 గా వినియోగదారులకు అందుబాటులో ఉంచామన్నారు. మున్సిపాలిటీల్లో, మండలముల వారీగా వివరములు ఈ దిగువ విధంగా షాపులు అందుబాటులో ఉన్నాయని జెసి తెలిపారు. రాజమహేంద్రవరం అర్బన్ - 53 , రాజమహేంద్రవరం రూరల్ - 21, గోకవరం 3 , కోరుకొండ 4 , సీతానగరం 1, రాజానగరం 1 , రంగంపేట 1, అనపర్తి 5 , కొవ్వూరు 2 , చాగల్లు 1 , నిడదవోలు 12, తాళ్ళపూడి 2 , దేవరపల్లి 1 , నల్లజర్ల 2 , ఉండ్రాజవరం 3 , పెరవలి 1.పైన తెలిపిన మండలములలో రైతుబజార్లు మరియు షాపుల యందు కందిపప్పు మరియు బియ్యం అమ్మకమునకు అందుబాటులో కలవు. కావున వినియోగదారులకు వీటిపై అవగాహన కల్పించడం కోసం ప్రచారం కల్పించవలసిందిగా ఆదేశించి ఉన్నారు. జిల్లా లో గల స్పెషల్ కౌంటర్స్, రిటైల్ షాపుల వద్ద ఎప్పటికప్పుడు నాణ్యతను టెక్నికల్ సిబ్బంది, తూనికలను లీగల్ మెట్రాలజి అధికారులు విదిగా తనిఖీ చేయవలెననిజెసి చిన రాముడు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జిల్లా లో ఉల్లిపాయాల రేట్లు పెరగుదల పై సదరు రేట్లు తగ్గించి ప్రజలకు అందించేందుకు వీలుగా ఒక ప్రణాళికను సిద్ధం చేయవలసినదిగా మార్కెటింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి. విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మండపేట నియోజకవర్గంలో వైసిపికి గట్టి ఎదురు దెబ్బ



మండపేట, (శుభోదయం న్యూస్) : మండపేట నియోజకవర్గంలో వైసిపికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కౌన్సిలర్ చుట్టూరి సతీష్, మలసాని సీతా మహాలక్ష్మి లు వైసిపి నీ వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ మేరకు మండపేట తెలుగుదేశం పార్టీలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా వార్డులకు చెందిన మరికొంత మంది వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారంతా ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ మున్సిపల్ చైర్మన్ చుంద్రు శ్రీ వర ప్రకాష్ లకు దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం గణేశ్వరరావు, సీతా మహాలక్ష్మి, సతీష్ లు మాట్లాడుతూ తమ వైసిపి ప్రభుత్వం పింఛను వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నెలలోనే వృద్ధులకు వెయ్యి పెంచడంతో పాటు వికలాంగులకు ఆరు వేలు చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో ఆశించిన అభివృద్ధి జరగక పోవడంతోనే టీడీపీ లో చేరినట్లు తెలిపారు. తమను గెలిపించిన వార్డు ప్రజలకు వార్డుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇకపై తాము ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ల నాయకత్వాన్ని బలపరుస్తూ పని చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కాలా రామకృష్ణ, మలసాని అప్పన్న, పిల్లి గంగరాజు, కుక్కల నాగబాబు తదితరులున్నారు.

# సారా బట్టి పై పోలీసులు దాడి



కాకినాడ, (శుభోదయం న్యూస్) : కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గుర్రప్పాలెం రోడ్డులో అక్రమంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి రఘునాథరావు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఉదయం ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.సారా తయారు చేస్తున్న భట్టిపై దాడి చేసి, 30 లీటర్ల లైవ్ సారాను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా 17 డ్రమ్ములలో నిల్వ ఉంచిన బెల్లపు ఉటను ధ్వంసం చేశారు.అక్రమ సారా తయారీకి పాల్పడుతున్న జియన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. జగ్గంపేట మండల పరిధిలో అక్రమంగా సారా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల పై అధికారుల ఆదేశాల మేరకు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రఘునాధ రావు హెచ్చరించారు.

# అన్నా క్యాంటీన్ కు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల



కాకినాడ జిల్లా, (శుభోదయం న్యూస్) : కుటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ముఖ్య పట్టణాల్లో మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సంగతి విధితమే రెండో పేజీలో జగ్గంపేట నియోజకవర్గంలో జగ్గంపేట, కిర్లంపూడి మండలాలకు అన్నా క్యాంటీన్లు శాంక్షన్ అవటంతో సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ అసిస్టెంట్ ఇంజనీర్ పబ్లిక్ అండ్ హెల్త్ బ్రహ్మ తేజ తో కలిసి గోకవరం రోడ్ లో గల పంచాయతీరాజ్ అతిథి గృహం సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు అన్ని విధాల సరిపోతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పంచాయతీ సెక్రెటరీ చిరంజీవి రాజు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో అన్న క్యాంటీన్ కొనసాగుతుంది



కాకినాడ, (శుభోదయం న్యూస్) : కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 19: స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం ఆర్థిక సహాయం అందించిన ధాత జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన వత్సవాయ చిరంజీవి రాజు మనవడు అనిరుద్ వర్మ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల నోటి కాడ అన్నం లాగి అన్న క్యాంటీన్లు రద్దు చేసినందుకు నిరసనగా జగ్గంపేటలో గత సంవత్సరం 8 మాసాలుగా అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో ఈ అన్నా క్యాంటీన్ కొనసాగుతుందని ఈ వారం చిరంజీవిరాజు మనవడు అనిరుద్ వర్మ ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు, నీలం శ్రీను, వత్సవాయి చిరంజీవి రాజు, రాయి సాయి, ఎండి కాజా, నాగిరెడ్డి అనిల్, అప్పాజీ, దార్ల నానాజీ,ప్రేమ స్వరూప్ బుజ్జి, వాన శెట్టి శ్రీను, వార్డ్ నెంబర్ చిన్ని, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోసూరు కోటేశ్వరావు కి రాఖీలు కట్టిన అక్క చెల్లెలు



విజయవాడ, (శుభోదయం న్యూస్): రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభోదయం న్యూస్ స్టేట్ బ్యూరో కోటేశ్వరావు నివాసంలో సోమవారం రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్లు అనురాగానికి ప్రత్యేక రక్షాబంధన్ అని కోటేశ్వరావు తెలిపారు. కుటుంబ బాంధవ్యాలకు అధిక ప్రాధాన్యత నిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమి నాడు వచ్చే ఈ రాఖీ పండుగ ఎంతో ఆనందాల వేడుకని వివరించారు. సోదర భావంతో ప్రేమానురాగంతో పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతను పెంపొందించే గొప్ప పండుగ రాఖీ పండుగ అని అన్నారు. సోదరీమణులందరికీ ఆయన ఆశీర్వదించి కానుక అందించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి. అన్నపూర్ణ, పిరాటి .లక్ష్మీ సువర్ణ, కొండిశెట్టి .కరుణాశ్రీ పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు పవన్ కల్యాణ్



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): విలువలు, నిబద్ధత, నీతీ నిజాయితీ, పారదర్శకతతో కూడిన రాజకీయాలతో దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వినుతికెక్కారని ఎమ్మెల్సీ, పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ అన్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆయనను ప్రత్యేకంగా కలిసారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ప్రస్తానమే చారిత్రాత్మకమన్నారు. పవన్ కల్యాణ్ లాంటి విప్లవ భావాలున్న నాయకులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారంటూ వ్యాఖ్యానించారు.రాజకీయాల్లో కోట్లాది రూపాయలను సంపాదించిన వారిని ఎంతోమందిని చూసి ఉంటామని, తన బిడ్డల కోసం దాచిన డబ్బులను సైతం ప్రజలకు పంచిన ఒకే ఒక్క నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు. పవన్ కల్యాణ్ ఆలోచనలన్నీ సమాజం , దేశం చుట్టూనే తిరుగుతాయని, ప్రజా సంక్షేమం తప్ప మరో ధ్యాస లేని నేత జనసేనాని అని అన్నారు. ఉన్నతమైన సిద్ధాంతాలతో, అత్యున్నతస్థాయి భావజాలంతో ప్రజలను, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకొచ్చి పోటీ చేసిన ప్రతీ చోట విజయం సాధించేలా కృషి చేసిన నాయకుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తనవెంట నడిచిన జనసైనికుల , వీరమహిళల కష్టం పవన్ కల్యాణ్ కు తెలుసని హరిప్రసాద్ అన్నారు. హరిప్రసాద్ ను కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దీన్ , గద్దం రోశయ్య , మిద్దె నాగరాజు, సురేష్ తదితరులున్నారు.

## మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్మాణముకు విరాళం

## ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కృష్ణంనాయుడు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణంనాయుడు విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కంటికాపల్లి పంచాయితీ పరిధిలో గల సాంబయ్యపాలెం గ్రామంలో కొలువై ఉన్న మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్మాణానికై ఆలయ కమిటీ వారికి 3,116/- రూపాయలు తమ వంతు సాయంగా విరాళాన్ని కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమ్మ పల్లకీసేవ



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. సోమవారం పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు.అర్చకులు శంకర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాజగోపురం,ఈశ్వరాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవ కన్నుల పండువగా సాగింది.ఆలయ సిబ్బంది,మాజీ చైర్మన్ బాలాగౌడ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీ విషయంలో విపక్షాల కుట్ర.... ....

## ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గూడెపు బాబు...



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : రైతుల రుణమాఫీ విషయంలో విపక్షాలు కుట్ర రాజకీయాలు చేయడం తగదని ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గూడెపు బాబు అడ్డగూడూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. తదనంతరం గూడెపు బాబు మాట్లాడుతూ....రుణమాఫీతో రైతులు ఆనందపడుతుంటే ఓర్వలేక విపక్షాల రాజకీయ నేతలు విష ప్రసారాలు సాగిస్తున్నారని ఆయన ప్రతిపక్షాలపై మండి పడ్డారు.రైతులకు రూపాయలు 2 లక్షల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకుందన్నారు. రుణమాఫీ విషయంలో అనుమానాలు అపోహలకు తావు లేదని ఆయన పేర్కొన్నారు.సాంకేతిక ఇతర ఏదైనా కారణాలచేత ఏరైతులకు అయిన రుణమాఫీ కాకపోయిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అలాంటి వాటిని కూడా ప్రభుత్వం సరిచేయడానికి రెడీగా ఉందని రైతులకు భరోసా కల్పించారు.వరంగల్ లో రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫి చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ప్రజా రంజక పాలనను విపక్ష నేతలు జీర్ణించుకోలేక పోతున్నాయని అందుకే ఈ దుష్ప్రచారానికి ఓడి కట్టారని ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు ప్రతి పక్షాలను నమ్మేస్థితిలో ప్రజలు లేరని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మిత్రపక్షాలు కలిసి రావాలే తప్పా బద్నాం చేసే కార్యక్రమాలు మానుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలన హిట్టా.. ఫట్టా.. తెలంగాణా ప్రజలు ఏమంటున్నారు..



**హైదరాబాద్, :** సీఎంగా..ప్రజా సమస్యలను పరిష్కరించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండటం కూడాఅంతే ముఖ్యం.. అ రెండింటిల్లో సక్సెస్ అయితే.. ఆ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందడం ఖాయం.. గతంలో ఏపీలో రాజశేఖర్ రెడ్డి ప్రజల మన్ననలు పొందారు కాబట్టే.. ఇప్పటికి కూడా ఆయన్ని అందరూ గుండెల్లో పెట్టుకుని కొలుస్తుంటారు.. ప్రజలకు దగ్గరవ్వడం ఎంత కష్టమో..ఒక్కసారి దగ్గరైతే.. దూరమవ్వడం కూడా అంతే కష్టం.. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ లో ఓ చర్చ నడుస్తోంది.. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి 250 రోజులు పూర్తయ్యాయి.. ఈ క్రమంలో ఆయన పాలన హిట్ అయిందా..లేక ఫ్లాప్ అయిందా అనే చర్చ కాంగ్రెస్ పార్టీతో పాటు.. తెలంగాణాలో చర్చలకు దారి తీస్తోంది.. ఈ వ్యవహారంపై ఓ న్యూస్ ఏజన్సీ సర్వే చేయించిందట.. ఈ సర్వేలో కొన్ని సంచలన నిజాలు బయటపడ్డాయి గుసగుసలు వినిపిస్తున్నాయి.. గత ఏడాది నవంబరు-డిసెంబరు మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చెయ్యడంతో పాటు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు చేరువయ్యారట.. మంత్రులు, ఎమ్మెల్యేలతో నిత్యం టచ్ లో ఉంటూ..అప్పుడుప్పుడు ఆయన కూడా ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణాలో రేవంత్ పాలనపై 72 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్టు సదరు సర్వే పేర్కొంది.మహిళలకు ఉచిత బస్సు ద్వారా మహిళల్లో ఆదరణ పెరిగిందట..అలాగే విద్యార్థులు, నిరుద్యోగులు కూడా రేవంత్ పాలనపై సంతృప్తిగానే ఉన్నారని సర్వే వెల్లడించింది.. ఈ సర్వేపై బీఆర్ ఎస్ నేతలు తమదైన శైలిలో విమర్శలు సంధిస్తున్నారు.. ముందుంది ముసళ్ల పండుగ అంటూ కొందరు నేతలు సెటైర్లు పేలుస్తున్నారట.. మరో నాలుగేళ్ల పాలన ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇలాగే ఆదరిస్తారో లేదో కాలమే నిర్ణయించాలి..

# రైతు రుణమాఫీ కాని వారందరికీ త్వరలోనే చేస్తాం..




హైదరాబాద్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతు రుణమాఫీ చేసినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణమాఫీ దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మంత్రి పేర్కొన్నారు. రైతులను ఏనాడూ పట్టించుకోని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పథకం అమలుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు..

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. " కేంద్ర బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అన్నదాతలను ఏనాడూ పట్టించుకోలేదు. పకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతన్నలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏరోజూ ఆదుకోలేదు. రుణమాఫీ చేతగాని గత ప్రభుత్వం మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. ఇంత వేగంగా మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే. కొన్ని కారణాల వల్ల కొంతమందికి మాఫీ జగలేదన్నది వాస్తవం. వారి సమస్య త్వరలోనే పరిష్కరించి నగదు అందజేస్తాం. మాఫీ కాని రైతులను బీఆర్ఎస్, బీజేపీ నేతలు రెచ్చగొడుతున్నారు. వారిని ఉద్దేశపూర్వకంగా రెడ్లపైకి తెస్తున్నారు. ప్రతిపక్షాల మాటలను రైతులు వినొద్దు. త్వరలోనే మీకు పూర్తి రుణ మాఫీ చేస్తాం.

## అందుకే మాఫీ అవ్వలేదు..

రెండుసార్లు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి, రెండో దశలో చేసిన రుణమాఫీ రైతుల వడ్డీకే సరిపోయింది. అలాంటి నేతలు ఇవాళ మాపై విమర్శలు చేస్తున్నారు. ఏ కారణం చేతనైనా రుణమాఫీ కాకపోతే త్వరలోనే అవుతుంది. రైతులు కంగారు పడాల్సిన పనిలేదు. లక్షా 20వేల ఖాతాల ఆధార్ నెంబర్లు సరిగా లేకపోవడం వల్ల ఆ రైతులకు రుణమాఫీ ఆగింది. అలాగే లక్షా 61వేల అకౌంట్లకు ఆధార్, పాస్ బుక్ పేర్లు వేర్వేరుగా ఉన్నాయి. లక్షా 50వేల ఖాతాల్లో బ్యాంకు తప్పిదాలు ఉన్నాయి. 4లక్షల 83వేల అకౌంట్లకు రేషన్ కార్డు వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. మరో 8లక్షల అకౌంట్లకు రూ.2లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్నాయి. వీటన్నింటిని పరిష్కరిస్తాం. రూ.2లక్షలపైన రుణాలు ఉన్న రైతులు పైమొత్తం చెల్లించిన తర్వాత వారికి రుణమాఫీ అవుతుంది. సమస్యల పరిష్కారానికి అన్ని మండల కేంద్రాల్లో ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేశాం. అర్హత ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ జరుగుతుంది" అని చెప్పారు.

# హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్..!



హైదరాబాద్ నగరమంతా ఒక్కసారిగా అతలకుతలమైంది. ఓ వైపు భారీ వర్షం.. మరో వైపు జనాల ఇబ్బందులు పడుతున్నారు. సొంతూర్లకు రాఖీ కట్టేందుకు మహిళలు బారులు తీరారు. దాదాపు గంటన్నర కి పైగా ఏకధాటిగా కురిసిన వర్షానికి హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల పై ఎక్కడికక్కడ నిలిచిపోయాయి వాహనాలు. కేవలం కిలోమీటర్ దూరం ప్రయాణించడానికి దాదాపు అర గంటకు పైగా సమయం పడుతుండటం విశేషం. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నిలిచింది వర్షపు నీరు. రోడ్లన్నీ జలమయంగా కనిపిస్తున్నాయి. ఇక కాలేజీలు, స్కూళ్లు వదిలే టైమ్ కావడంతో ట్రాఫిక్ క్లియర్ కావడానికి మరి కొన్ని గంటలు పట్టే ఛాన్స్ ఉంది. షేక్‌పేట, ఫిలింనగర్, గోల్కొండ నానక్‌రామ్‌గూడ ప్రాంతాల్లో వాహనదారులకు ఇక్కట్లు పడుతున్నారు. ఇక గచ్చిబౌలిలోనూ భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈస్ట్ జోన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారి, నాగార్జున సాగర్ హైవే పై కూడా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో బస్సులు రాక అవస్థలు పడుతున్నారు.

# ఏపీలో కరవు అనే మాట వినిపించకూడదు: చంద్రబాబు



నెల్లూరు: రాష్ట్రంలో కరవు అనే మాట వినిపించకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో.. ఇప్పుడు వ్యవసాయానికి గడ్డు పరిస్థితి వచ్చిందన్నారు. నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లిన ఆయన.. సోమశిల ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉన్మాద, రాక్షస పాలన నుంచి బయటకు వచ్చామన్న ఆయన.. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని అందరూ హాయిగా ఉన్నారని చెప్పారు. "ప్రజాస్వామ్యంలో బాధ్యత గుర్తెరిగి పని చేయాల్సిందే. రైతులకు నీళ్లు సకాలంలో ఇస్తే బంగారం పడిస్తారు. మొత్తం రిజర్వాయర్లలో 983 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 692 టీఎంసీలు నిల్వ చేసుకున్నాం. 20 ఏళ్ల తర్వాత ఏపీలో ఆగస్టులోనే రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. వరుణ దేవుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తున్నారు. 70శాతం ప్రాజెక్టుల్లో నీళ్లు వచ్చాయి. నీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత " అని చంద్రబాబు అన్నారు. "డబ్బులివ్వకపోతే కాంట్రాక్టర్ పని చేస్తారా? గేటు పెట్టలేని ప్రభుత్వం ఐదేళ్లు పాలించింది. ప్రాధాన్యతలు తెలిసిన ప్రభుత్వమిది. కష్టాలున్నా.. ఖాళీ ఖజానా ఉన్నా.. ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత మాది. పాత రోజులు మరిచిపోవాలని అందరికీ చెబుతున్నా. బాధ్యతగా పని చేయాలి. సకాలంలో పనులు పూర్తి చేయాలి. గత ప్రభుత్వంలో సర్వే రాళ్లపై బొమ్మలకు రూ.700 కోట్లు ఖర్చుపెట్టారు. పేపర్లకు ప్రకటనల కోసం రూ.403 కోట్లు ఖర్చుపెట్టారు. ఈ డబ్బుల్లో రూ.200 కోట్లు ఖర్చు పెట్టినా కొన్ని ప్రాజెక్టులు పూర్తయ్యేవి. రుషికొండ కొట్టేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టించుకున్నారు." అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

# త్వరలో నూతన ఏపీ టెక్స్‌టైల్ పాలసీ




త్వరలో నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు రాష్ట్ర చేనేత మరియు జౌళి, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర, రాష్ట్రేతర పెట్టుబడుదారులతో మంత్రి సవిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తోందన్నారు. ముఖ్యంగా టెక్స్ టైల్ రంగంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇందుకోసం మౌలిక వసతుల కల్పనతో పాటు రాయితీలు కూడా విరివిరిగా అందజేయనుందన్నారు. పరిశ్రమల ఏర్పాటులో త్వరతగతిన అనుమతులివ్వనున్నామన్నారు. టెక్స్ రంగంలో పరిశ్రమల ఏర్పాటు, ఉత్పత్తుల పెరుగుదలకు నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు తెలిపారు. 2018-23 ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీని గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆ తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ పాలసీని పక్కనపడేయడంతో, టెక్స్ టైల్ రంగంలోని నూతన పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. దీనివల్ల ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడమేకాకుండా ఉపాధి కల్పనలోనూ ఆ ప్రభావం పడిందన్నారు. ప్రస్తుత చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. దీనిలో భాగంగానే టెక్స్ టైల్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 2018-23 పాలసీని మరింత మెరుగులుదిద్ది నూతన పాలసీని తీసుకురానున్నామన్నారు. ఇందుకోసమే పెట్టుబడుదారులతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఇచ్చే సలహాలు సూచనలను నూతన పాలసీలో అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టైక్స్ టైల్ రంగంలో ఉన్న పరిశ్రమల సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దేశంలో సిల్క్ ఉత్పత్తిలో ఏపీ రెండో స్థానంలో, కాటన్ ఉత్పత్తిలో ఆరో స్థానంలో, జనపనార ఉత్పత్తిలో ఏడో స్థానంలో ఉందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో 9 టెక్స్ టైల్, అపెరల్ పార్కులున్నాయన్నారు. వాటిలో ఆరు ప్రభుత్వ రంగంలో ఉండగా, మూడు ప్రైవేటు రంగంలో ఉన్నాయన్నారు. 146 మెగా టెక్స్ టైల్ ఇండస్ట్రీలు, 18,500 యూనిట్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 15 టెక్నికల్ టెక్స్ టైల్ కంపెనీల్లో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, మూడు ఇండస్ట్రీస్ కారిడార్లు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అగ్రో టెక్స్ టైల్, జియో టెక్స్ టైల్, మొబైల్ టెక్స్ టైల్ కు అవకాశాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ అవకాశాలను వినియోగించుకొని రాష్ట్రంలో టెక్స్ టైల్ మరియు అపెరల్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సవిత ఆహ్వానం పలికారు. టెక్స్ టైల్ రంగంలో పెట్టుబడులకు చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, టెక్స్ టైల్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెట్టుబడులతో పాటు ఉపాధి అవకాశాలు పెంచడమే తమ ప్రభుత్వ నూతన పాలసీ లక్ష్యమన్న మంత్రి సవిత స్పష్టంచేశారు. అంతకు ముందు పలువురు స్టేక్ హోల్డర్లు తమ అనుభవాలను, ఆలోచనలతో పాటు పలు సూచనలు చేశారు. తమ సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, స్టేక్ హోల్డర్ల ఆలోచనలు, సూచనలు కొత్త పాలసీ రూపకల్పనలో పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆయా సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తక్షణం తప్పుకోవాలి





దొంగ చేతికి తాళాలివ్వడమెలాగో, అనుంగు మిత్రులకు దేశాన్ని దోచిపెట్టడమెలాగో కేంద్రంలోని మోడీ సర్కారుకు తెలిసినట్టు ఎవరికీ తెలీదేమో! అదానీ, అంబానీ లాంటి వారి అక్రమాలకు వత్తాసు పలుకుతూ కోట్లాదిమంది సాధారణ పెట్టుబడిదారులకు తీవ్ర నష్టం కలిగించడం దారుణం. అదానీ, సెబీ చీఫ్‌ల కుమ్మక్కుపై హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసి మూడు రోజులు దాటినా కేంద్రం కాని, సెబీని పర్యవేక్షించే ఆర్థిక మంత్రిత్వశాఖ కాని స్పందించలేదు. అవినీతిపరులను జైళ్లలో పెడతానని చెప్పే ప్రధాని ప్రతిపక్షాలు ఎంతగా నిలేస్తున్నా మూగనోము పట్టారు. మొత్తం వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాలి. అదానీ కంపెనీలతో కుమ్మక్కైన సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్ తక్షణమే రాజీనామా చేయాలి. స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ కంపెనీ హిండెన్‌బర్గ్ ఏడాది క్రితం ఇచ్చిన నివేదిక అదానీ షేర్ల విలువను అసాధారణంగా పెంచడం ద్వారా సాగించిన లక్షల కోట్ల దోపిడీని బయట పెడితే తాజా నివేదిక వాటిని నియంత్రించాల్సిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి బుచ్ కంపెనీలకు అదానీ కంపెనీతో ఉన్న అక్రమ లావాదేవీలను కళ్లకు గట్టింది. అదానీ కంపెనీల అక్రమాల వల్ల లక్షలమంది మదుపరులు రోడ్డునపడినా కేంద్రానికి గాని, సెబీకి గాని చీమ కుట్టినట్టయినా లేదు. అరోగా తదితర కంపెనీల ద్వారా అదానీ కంపెనీలతో లావాదేవీలు జరిపినట్టు సెబీ చీఫ్ అంగీకరించారు కూడా! అంతేకాదు తనను 2017లో ఆ స్థానంలో కూర్చోబెట్టిన అదానీకి అడుగడుగునా వత్తాసు పలుకుతూ సెబీ స్వతంత్రతను పాతాళానికి పాతేశారు. అదానీ గ్రూపు వాటాల విలువ హఠాత్తుగా ఎందుకు పెరిగిపోయాయో పరిగణనలోకి తీసుకోకుండా, షార్ట్ సెల్లింగ్ కార్యకలాపాలపైనే గత ఏడాది ఆరోపణల తరువాత దర్యాప్తు జరిపించారు. తాజా ఆరోపణల తర్వాత కూడా స్పందన అదేవిధంగా ఉంది. పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాల్లో ఆమె తనను తాను కాపాడుకుంది అని మాత్రమే సెబీ పేర్కొంది. దీనిపై ఏవిధమైన స్పష్టతా సెబీ ఇవ్వలేదు. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధమున్న మారిషస్ ఫండ్‌లో మాధబి, ఆమె భర్త పెట్టుబడులపై నేటికీ విచారణ జరుగుతున్నా వివరాలు మాత్రం బయటకు రాలేదు. గౌతమ్ అదానీతో రెండుసార్లు సమావేశమైనా సుప్రీంకోర్టుకు గాని, అది నియమించిన నిపుణుల కమిటీకి గాని వివరాలివ్వలేదు. సెబీ అంతగా సాగిలపడటానికి అసలు కారణం మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి, అదానీకి వున్న బంధమే అనేది అందరికీ తెలిసిందే! గత ఏడాది పార్లమెంట్‌ను స్తంభింపజేసినా.. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ససేమిరా అంది. 1982 నాటికి ఒక శాతం శత కోటీశ్వరుల వద్ద ఆరు శాతం సంపద పోగుపడితే, నేడు 22.6 శాతానికి పెరిగిపోయింది. ఈ అసమానతలను తగ్గించకపోగా అనుంగు మిత్రులకు లక్షల కోట్ల ప్రజల సంపద దోచిపెట్టడం క్షంతవ్యం కాదు! విదేశీ కంపెనీలతో ప్రతిపక్షాలు కుమ్మక్కై పెట్టుబడులను అడ్డుకుంటున్నాయని, ఆర్థిక అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంద్రంతోపాటు బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న వాదనలు తాడిచెట్టు ఎందుకెక్కావంటే దూడకు గడ్డికోయడానికి అన్నట్టున్నాయి! తాజా కుంభకోణాల వల్ల లక్షలాదిమంది భారతీయ మదుపరులు రోడ్డున పడితే వారికి ఎవరు భద్రత కల్పిస్తారు? అదానీనా? సెబీనా? ప్రధాని మోడీనా? ఎన్నికల ఫలితాల తరువాత స్టాక్ మార్కెట్ ఆకాశానికెళ్తుందంటూ వ్యాఖ్యలు చేసి తీవ్రంగా నష్టపోయేలా చేసిన ప్రధాని ఇప్పటికైనా తన అనుంగు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం సాధారణ మదుపరులను బలి చేయడం మానుకోవాలి. మాధబి పురి బుచ్‌పై ఆధారాలతో సహా ఆరోపణలు చేసినందున, దీనిపై తగు దర్యాప్తు జరిగేంతవరకు సెబీ ఛైర్‌పర్సన్ పదవి నుంచి ఆమె తప్పుకోవాలి. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు, మనీ లాండరింగ్‌కు సంబంధించిన మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా మన దేశంలో షేర్‌మార్కెట్ విశ్వసనీయతకు విఘాతం కలిగించే డొల్ల కంపెనీలపై నిగ్గుతేల్చాలి.

# వయనాడ్ విలయానికి కారకులు ఎవరు



ఆ బాధ్యత నా జీవితంలో మహా కఠినమైన పని. పశ్చిమ కనుమలపై మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసులను సమీక్షించేందుకు గత ప్రభుత్వం నియమించిన కె. కస్తూరి రంగన్ కమిటీలో ఒక సభ్యురాలుగా ఉండడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. పశ్చిమ కనుమలను విధ్వంసం నుంచి పరిరక్షించే చర్యల పట్ల ఎందుకు అంత తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందో మనం చర్చించాల్సిన అవసరమున్నది. ఇటీవల 400మందిని బలిగొన్న వయనాడ్ విపత్తు లాంటి ఉపద్రవాలను చవిచూస్తున్నా పశ్చిమ కనుమల ప్రాంతాల ప్రజలు తమ ప్రాంత పర్యావరణ వ్యవస్థలను కాపాడుకోవడంపై మెరుగైన అవగాహనతో కూడిన శ్రద్ధాసక్తులను ఎందుకు చూపించడం లేదనేది నన్ను బాగా కలవరపెడుతోంది. సరే, కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నేను ఎదుర్కొన్న సందిగ్ధావస్థ గురించి తొలుత వివరిస్తాను. కస్తూరి రంగన్ కమిటీ, పౌర సమాజం వాగ్వ్యవహారంలో చెప్పాలంటే, మాధవ్ గాడ్గిల్ కమిటీ కీలక సిఫారసులను అస్పష్టం చేసి బలహీనపరిచేందుకు ఏర్పాటు చేసిన కమిటీ. కమిటీ మొదటి సమావేశం జరగకముందే ఏదో తప్పు చేశామనే భావన మాకు కలిగింది. ఆరు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న పశ్చిమ కనుమల ప్రాంతాన్ని సున్నిత పర్యావరణ ప్రాంతం (ఎకొలాజికల్లీ సెన్సిటివ్ ఏరియా)గా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ నివేదిక స్పష్టంగా సిఫారసు చేసింది. అయితే ఈ సిఫారసు ఆ ఆరు రాష్ట్రాలలో ఏ ఒక్కదానికీ ఆమోదయోగ్యం కాలేదు. గాడ్గిల్ నివేదికను తిరస్కరించాయి. కనుక కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నా విధి నిర్వహణ చాలా జటిలమైనదని నాకు బాగా తెలుసు. పశ్చిమ కనుమలను శీఘ్రగతిన పరిరక్షించేందుకు దోహదం చేసే పరిష్కారాన్ని కనుగొనడం ఎలా పశ్చిమ కనుమలలో 1,37,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం (80 శాతం)ను సున్నిత పర్యావరణ ప్రాంతంగా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసు చేసింది. ఈ రక్షిత సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి ప్రతి ప్రాంతంలోను అనుమతించదగిన కార్యకలాపాల వివరాలను విపులంగా సమకూర్చింది. ఇదిగో ఈ సిఫారసే తోటల ప్రాంతాలు, వ్యవసాయ భూములు ప్రభుత్వ నియంత్రణకు లోనవుతాయేమోననే భయాలు, సంకోచాలను సృష్టించడానికి దారి తీసింది. అయితే ఆ సిఫారసు చేయడంలో మాధవ్ గాడ్గిల్ ఉద్దేశం అది కాదని నేను ఘంటాపథంగా చెప్పుతున్నాను. గాడ్గిల్ నాకు బాగా తెలుసు. పర్యావరణ, ప్రజల జీవనోపాధుల రక్షణకు అంకితభావంతో కృషి చేసిన పర్యావరణవేత్త. సామాజిక సమూహాల హక్కులను సంరక్షించాలని ఆయన సదా వాదించేవారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు సంపూర్ణ భాగస్వాములు కావాలనేది ఆయన ఆకాంక్ష. గాడ్గిల్ నివేదికకు ఆయన ఆకాంక్షకు విరుద్ధమైన భాష్యాలు చెప్పడం చాలా విచారకరమైన విషయం. ఎందుకలా జరిగింది? పశ్చిమ కనుమల ప్రాంతాలలో విధ్వంసకరమైన 'అభివృద్ధి' కార్యకలాపాలకు కారకులు, రాజకీయ ప్రాబల్యమున్న శక్తిమంతమైన స్వార్థపరశక్తులే అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆరు రాష్ట్రాల ప్రభుత్వాల ప్రతినిధులు, ఇతరులతో చర్చలు జరిపిన అనంతరం కస్తూరి రంగన్ కమిటీ తన సిఫారసులు రూపొందించింది. 2013లో పర్యావరణ పరిరక్షణ చట్టంలోని 5వ సెక్షన్ కింద వాటిని జారీ చేశారు. నోటిఫై అయిన సిఫారసులు మాధవ్ గాడ్గిల్ కమిటీ నివేదికకు రెండు మార్పులు చేశాయి. మొదటిది- పశ్చిమ కనుమలలోని సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని 59,940 చదరపు కిలోమీటర్లకు కుదించింది. ఉపగ్రహాల ద్వారా తీసిన ఫోటోల ఆధారంగా పశ్చిమ కనుమలలో 60 శాతం తోటలు, వ్యవసాయ భూములు, మానవ ఆవాస ప్రదేశాలుగా ఉన్నాయని నిర్ధారించారు. వీటిని సాంస్కృతిక భూ దృశ్యం (కల్చరల్ ల్యాండ్ స్కేప్ - ప్రకృతి, మానవ చర్యలు రెండిటితో తీర్చిదిద్దబడిన ప్రాంతం)గా వర్గీకరించారు. సదరు భూములను ఉపయోగించుకుంటున్న తీరుతెన్నులను వెనక్కి అంటే పూర్వపు పరిస్థితికి మళ్లించలేము. కనుక మిగిలిన సహజ భూ దృశ్యం (నేచురల్ ల్యాండ్ స్కేప్)ను పరిరక్షించుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈ సహజావరణంలో 20 శాతానికి పైగా పరిరక్షిత అడవులు, గ్రామాలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ చట్టం ఆ పరిరక్షిత గ్రామాల జాబితాను కూడా పేర్కొంది. పశ్చిమ కనుమలలో అనుమతిస్తున్న, అనుమంతించని కార్యకలాపాల సమగ్ర జాబితాను జారీ చేయకుండా విధ్వంసకర కార్యకలాపాలను చాలవరకు నిషేధించాలని కస్తూరి రంగన్ కమిటీ సిఫారసు చేసింది. దీని ప్రకారం ఇసుక తవ్వకాలతో సహా సకల మైనింగ్ కార్యకలాపాలు నిషిద్ధమయ్యాయి. అలాగే థర్మల్ విద్యుత్కేంద్రాలతో సహా సకల కాలుష్యకారక పరిశ్రమలు, భారీ స్థాయిలో భవన నిర్మాణ, ప్రాజెక్టులు, కొత్త టౌన్‌షిప్ ప్రాజెక్టులు మొదలైనవన్నీ నిషిద్ధమయ్యాయి. కస్తూరి రంగన్ కమిటీ సిఫారసులపై 2013లో జారీ అయిన నోటిఫికేషన్ ఇప్పటికీ అమలులో ఉన్నది. దానికింద పరిరక్షిత పశ్చిమ కనుమలలో నిషిద్ధ కార్యకలాపాలకు పర్యావరణ అనుమతులు ఇవ్వడం లేదు. అయితే ఈ విషయంలో ఒక కీలకమార్పు చోటుచేసుకున్నది. అది కేరళ రాష్ట్ర సంబంధితమైనది. కస్తూరి రంగన్ సిఫారసుల నోటిఫికేషన్‌పై కేరళ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. రక్షిత ప్రాంతాలలో మార్పులు చేయాలని కోరింది. కస్తూరి రంగన్ కమిటీ పేర్కొన్న నేచరల్ ల్యాండ్ స్కేప్‌లోని గ్రామాలను మొత్తంగా పరిరక్షిత ప్రదేశాలుగా వర్గీకరించకూడదని కేరళ ప్రభుత్వం వాదించింది. అందుకు బదులుగా గ్రామ సరిహద్దుల పరిధిలో ఒక ప్రాంతాన్ని పరిరక్షితమైనదిగా, మరొక ప్రాంతాన్ని పరిరక్షితం కానిదిగా పరిగణించాలని కేరళ సూచించింది. ఈ విధంగా కస్తూరి రంగన్ కమిటీ జాబితాలో ఉన్న గ్రామాలలో సున్నిత పర్యావరణ ప్రాంతం ఉంటుంది. ఆ ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలను అనుమతించాలి. కేరళ ప్రభుత్వ సూచనను ఆమోదిస్తూ 2013లో జారీ చేసిన నోటిఫికేషన్‌కు కేంద్రప్రభుత్వం 2018లో ఒక సవరణ చేసింది. కేరళ డిమాండ్ చేసిన విధంగా పరిరక్షిత పశ్చిమ కనుమలలోని 3,115 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని ఆ నోటిఫికేషన్ నుంచి మినహాయించింది. ఈ నేపథ్యంలో మనం రెండు ప్రధాన విషయాల గురించి మరింత విస్తృతంగా చర్చించవలసి ఉన్నది. ఒకటి- కస్తూరి రంగన్ కమిటీ సిపారసులలో కేరళ కోరిన సవరణే వయనాడ్ విషాదానికి దారితీసిందా? రెండు- వాతావరణ మార్పు తీవ్రస్థాయిలో చోటుచేసుకుంటున్న ఈ కాలంలో ఏ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ నమూనాకు ప్రజల మద్దతు ఖాయంగా లభిస్తుంది? మరింత స్పష్టంగా చెప్పాలంటే సున్నిత పర్యావరణ ప్రాంతాలలో అభివృద్ధి నమూనాను ఎలా రూపొందించుకోవాలి?